## ఈ వ్రతమునకు కావలసిన వస్తువులు

శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతమునకు పంచామృతం, నూతన వస్త్రములు, పసుపు, కుంకుమ, వరిపిండి, తమలపాకులు, వక్కలు, లవంగములు, యాలకులు, మొదలగు సుగంధ ద్రవ్యములు, సాంబ్రాణి, ఖర్జూర ఫలములు, హారతి కర్పూరము, కొబ్బరికాయలు, ఆవునెయ్యి,పటికబెల్లం, పంచదార, గోధుమనూక, అరిటిపండ్లు, పాలు, పుష్పములు, కలశం, రవికులగుడ్డ, బియ్యము, మామిడి ఆకులు, మండపమునకు నూతన వస్త్రములు, అగరబత్తీలు, మొదలుగునవి ముందుగానే సేకరించి వుంచుకొనవలెను.

పురోహితునకు యధాశక్తి దక్షిణ, తాంబూలాదులు ఒసంగి సంతృప్తి గావించవలయును.

ధనవంతులైన వారు పురోహితులకు సువర్ణదానము, నూతన వస్త్రములు దానం ఇవ్వవలయును.

శ్రీరస్తు

# శ్రీ సత్యనారాయణ వ్రతకల్పము

కేశవాయ స్వాహా, నారాయణాయ స్వాహా, మాధవాయ స్వాహా, గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీకృష్ణాయ నమః.

శ్లో॥ యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా తయోస్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళమ్. లాభస్తేషాం జయస్తేషాం కుత స్తేషాం పరాభవః, యేషా మిందీవర శ్యామో హృదయస్థో జనార్దనః, ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం, లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్. సర్వ మంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే, శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోఽస్తుతే. శ్రీలక్ష్మీనారాయణభ్యాం నమః, ఉమా మహేశ్వరాభ్యాం నమః, వాణీ హిరణ్య గర్భాభ్యాం నమః, శచీపురందరాభ్యాం నమః, అరుంధతీవసిష్ఠాభ్యాం నమః, శ్రీ సీతా రామాభ్యాంనమః, సర్వేభ్యో మహాజనేభ్యోనమః అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు.

ఉత్తిష్ఠంతు, భూతపిశాచాః, ఏతే భూమిభారకాః, ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే, ఓం భూః, ఓగ్ం భువః ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్, ఓ మాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మభూర్భువస్సువరోం. మమోపాత్తదురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీమహా విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భారతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యావహారికచాంద్రమానేన ... సంవత్సరే ... అయనే ... మాసే ... పక్షే ... తిథౌ ... వాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ శ్రీమాన్ ... గోత్ర ... నామధేయః ధర్మపత్నీ సమేతోఽహం శ్రీమతః ... గోత్రస్య ... నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య మమ సకుటుంబస్య క్షేమస్థైర్య విజయాభయాయు రారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ పురుషఫలావాప్త్యర్థం చింతిత మనోరథ సిద్ధ్యర్థం శ్రీ సత్యనారాయణముద్దిశ్య శ్రీ సత్యనారాయణ ప్రీత్యర్థం పురుష

సూక్తవిధానేన ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే ఆదౌనిర్విఘ్న పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే, తదంగ కలశారాధనం కరిష్యే.

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర స్సమాశ్రితః, మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాశ్రితాః. కుక్షౌతు సాగరాస్సర్వేసప్తద్వీపావసుంధరా, ఋగ్వేదో౽థ యజుర్వేద స్సామవేదో హ్యధర్వణః. అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబం సమాశ్రితాః, కలశే గంధ పుష్పాక్షతాన్ నిక్షిప్య. హస్తేనాచ్ఛాద్య, ఆపో వా ఇదగ్ం సర్వం విశ్వాభూతాన్యాపః ప్రాణా వా ఆపః పశవః ఆపో౽న్న మాపో౽మృత మాప స్సమ్రాడాపో విరాడాప స్స్వరాడాప శ్ఛందాగ్ంస్యాపో జ్యోతీగ్ంష్యాపో యజూగ్ం ష్యాప స్సత్యమాప స్సర్వా దేవతా ఆపో భూర్భువస్సువరాప ఓం.

శ్లో॥ గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి, నర్మదే సింధు కావేరి జలే౽స్మిన్ సన్నిధిం కురు. ఆయాంతు శ్రీ సత్యనారాయణ పూజార్థం దురితక్షయకారకాః, కలశోదకేన దేవమాత్మానం పూజాద్రవ్యాణి చ సంప్రోక్ష్య.

## అథ గణపతిపూజా

మంత్రః గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమశ్రవస్తవం. జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆన శ్శృణ్వన్నూతిభి స్సీదసాదనం. శ్రీమహాగణాధిపతయే నమః. ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి, హస్తయోరర్ఘ్యం సమర్పయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి, ఆపోహిష్ఠామయోభువస్తాన ఊర్జేదథాతన, మహేరణాయ చక్షుసే, యో వశ్శివతమోరస స్తస్య భాజయ తేహనః, ఉశతీరిన మాతరః, తస్మా అరం గమామవో యస్య క్షయాయ జిన్వథ, ఆపోజనయథాచ నః, శ్రీమహాగణాధిపతయే నమః స్నపయామి, స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి అభివస్త్రాసు వసనా న్యర్ షాభిధేనూ స్సుదుఘాః పూజమానః, అభిచంద్రా భర్తవేనో హిరణ్యాభ్యశ్వాన్ రథినో దేవ సోమ. శ్రీమహాగణాధిపతయే నమః. వస్త్రయుగ్మం సమర్పయామి, యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్, ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః. శ్రీమహాగణాధిపతయే నమః, యజ్ఞోపవీతం సమర్పయామి. గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం, ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మిహోపహ్వయే శ్రియం. శ్రీమహాగణాధిపతయే నమః, దివ్యశ్రీ చందనం సమర్పయామి. ఆయనే తే పరాయణే దూర్వా రోహంతు పుష్పిణీః, హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే. శ్రీమహాగణాధిపతయే నమః, దూర్వాదినానావిధ పుష్పాణి పూజయామి.

ఓం సుముఖాయ నమః, ఓం ఏకదంతాయ నమః, ఓం కపిలాయ నమః, ఓం గజకర్ణకాయ నమః, ఓం లంబోదరాయ నమః, ఓం వికటాయ నమః, ఓం



విఘ్నరాజాయ నమః, ఓం గణాధిపాయ నమః, ఓం ధూమకేతవే నమః ఓం గణాధ్యక్షాయ నమః, ఓం ఫాలచంద్రాయ నమః, ఓం గజాననాయ నమః, ఓం వక్రతుండాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓం హేరంబాయ నమః, ఓం స్కందపూర్వజాయ నమః, ఓం సర్వసిద్ధిప్రదాయ నమః, ఓం శ్రీమహాగణాధిపతయే నమః, నానావిధపరిమళ పుష్పాణి సమర్పయామి.

శ్లో॥ వనస్పత్యుద్భవైర్దివ్యైర్నానాగంధైస్సుసంయుతః, ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపో౽యం ప్రతిగృహ్యతామ్. శ్రీమహాగణాధిపతయే నమః. ధూపమాఘ్రాపయామి, సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినా యోజితం ప్రియం, గృహాణ మంగళం దీపం త్రైలోక్యతిమిరావహం. భక్త్యాదీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే, త్రాహిమాం నరకాద్ఘోరా ద్దివ్యజ్యోతిర్నమో౽స్తుతే. శ్రీమహాగణాధి పతయేనమః దీపం దర్శయామి, ధూపదీపానంతరం ఆచమనీయం సమర్పయామి, నైవేద్యమ్, ఓం భూర్భువ స్సువః ఓం తత్ సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్, సత్యం త్వర్తేన పరిషించామి. (ఋతం త్వా సత్యేన పరిషించామి అని రాత్రి చెప్పవలెను) శ్రీమహాగణాధిపతయే నమః, గుడోపహార నైవేద్యం సమర్పయామి, అమృతమస్తు, అమృతోప స్తరణమసి, ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. అమృతాపిధాన మసి. ఉత్తరాపోశనం సమర్పయామి. హస్తౌ ప్రక్షాళయామి. శుద్ధాచమనీయం సమర్పయామి. శ్లో॥ పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీదళైర్యుతం, ముక్తాచూర్ణేన సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం. శ్రీమహా గణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి. గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనాముపమశ్రవ స్తవం. జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వ న్నూతిభి స్సీదసాదనం శ్రీమహాగణాధిపతయే నమః సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి. శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప, యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే.

అనయా ధ్యానావాహనాది షోడశోపచారపూజయా చ భగవాన్ సర్వాత్మకః శ్రీమహాగణాధిపతి స్సుప్రీతో వరదో భూత్వా ఉత్తరే కర్మణ్యావిఘ్నమస్త్వితి భవంతో బ్రువంతు. ఉత్తరే కర్మణ్యావిఘ్నమస్తు. గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి. శ్లో॥ సహస్రపరమా దేవీ శతమూలా శతాంకురా, సర్వగ్ం హరతు మే పాపం దూర్వాదుస్స్వప్న నాశనీ. గణపతిం యథాస్థానముద్వాసయామి. యజ్ఞేన యజ్ఞమయ జంత దేవా స్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమాన స్సంచతే యత్ర పూర్వేసాధ్యా స్సంతి దేవాః.

## పంచలోక పాలకపూజా

ఆచమ్య, పూర్వోక్త ఏవం గుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీసత్యనారాయణ వ్రతాంగ గణపత్యాది పంచలోకపాలక పూజాం, ఆదిత్యాది నవగ్రహపూజాం, ఇంద్రాద్యష్ట దిక్పాలకపూజాం చ కరిష్యే.

1. ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమశ్రవ స్తమం. జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనం. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివారసమేతం గణపతిం లోకపాలకమావాహయామి స్థాపయామి పూజయామి.

2. ఓం బ్రహ్మదేవానాం పదవీః - కవీనా మృషి ర్విప్రాణాం మహిషో మృగాణాం శ్యేనో గృధ్రాణాగ్ం స్వధితి ర్వనానాగ్ం సోమః పవిత్ర మత్యేతి రేభన్. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం బ్రహ్మాణం లోకపాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

3. ఓం ఇదం విష్ణు ర్విచక్రమే త్రేధా నిదధే పదం, సమూఢమస్యపాగ్ం సురే. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్రపరివార సమేతం విష్ణుం లోకపాలకమావాహయామి స్థాపయామి పూజయామి.

4. ఓం కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్యసే, వోచేమ శంతమగ్ం హృదే. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివారసమేతం రుద్రం లోక పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

5. ఓం గౌరీమిమాయ సలిలాని తక్ష త్యేకపదీ ద్విపదీసా చతుష్పదీ, అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమేవ్యోమన్. సాంగాం సాయుధాం సవాహనాం సశక్తిం పతిపుత్ర పరివారసమేతాం గౌరీం లోకపాలికామావాహయామి స్థాపయామి పూజయామి.

గణేశాది పంచలోకపాలక దేవతాభ్యో నమః. ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాద్యం సమర్పయామి, అర్ఘ్యం సమర్పయామి, ఆచమనీయం సమర్పయామి, స్నానం సమర్పయామి, శుద్ధాచమనీయం సమర్పయామి, వస్త్రం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి, ధూప మాఘ్రాపయామి, దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, మంత్రపుష్పం సమర్పయామి.

గణేశాది పంచలోక పాలక దేవతా ప్రసాద సిద్ధిరస్తు.



## నవగ్రహ పూజా

1. ఆసత్యేనేత్యస్య మంత్రస్య, హిరణ్యస్తూప ఋషిః, సవితా దేవతా, త్రిష్టుప్ఛందః, యజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతాసహిత సూర్యగ్రహప్రసాదసిద్ధ్యర్థే సూర్యగ్రహారాధనే వినియోగః. శ్లో. వేదీమధ్యే లలితకమలే కర్ణి కాయాం రథస్థ స్సప్తాశ్వోర్కో ఽరుణరుచివపుస్సప్తరజ్జుర్ద్వి బాహుః, గోత్రే రమ్యే బహువిధగుణే కాశ్యపాఖ్యే ప్రసూతః కాళింగాఖ్యే విషయజనితః ప్రాఙ్ముఖః పద్మహస్తః, పద్మాసనః పద్మకరో ద్విబాహుః పద్మద్యుతి స్సప్తతురంగవాహః, దివాకరో లోకవపుః కిరీటీ మయి ప్రసాదం విదధాతు దేవః. ఆసత్యేన రజసా వర్తమానో నివేశయ న్నమృతం మర్త్యం చ, హిరణ్యయేన సవితా రథేనా దేవోయాతి భువనా విపశ్యన్. ఓం భూర్భువస్సువః, సూర్యగ్రహేహాగచ్ఛ, సూర్యగ్రహం, రక్తవర్ణం, రక్తగంధం, రక్తపుష్పం, రక్తమాల్యాం బరధరం, రక్తచ్ఛత్రధ్వజపతాకాది శోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీకుర్వాణం, ప్రాఙ్ముఖం, పద్మాసనస్థం, ద్విభుజం, సప్తాశ్వం, సప్తరజ్జుం, కళింగదేశాధిపతిం, కాశ్యపసగోత్రం, ప్రభవ సంవత్సరే మాఘమాసే శుక్లపక్షే, సప్తమ్యాం, భానువాసరే అశ్వినీ నక్షత్రజాతం, సింహరాశ్యధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్ర పరివారసమేతం గ్రహమండలే ప్రవిష్టమస్మి న్నధికరణే వర్తులాకార మండలే స్థాపిత స్వర్ణప్రతిమా రూపేణ సూర్యగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం అగ్నిం దూతం వృణీమహే హోతారం విశ్వవేదసం, అస్య యజ్ఞస్య సుక్రతుం. సూర్యగ్రహాధి దేవతాం అగ్నిం సాంగంసాయుధంసవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం సూర్యగ్రహస్య దక్షిణతః అగ్ని మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్యసే వోచేమ శంతమగ్ం హృదే. సూర్యగ్రహ ప్రత్యధిదేవతాం రుద్రం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీ పుత్రపరివార సమేతం సూర్యగ్రహస్య ఉత్తరతః రుద్రమావాహయామి స్థాపయామి పూజయామి.

2. ఆప్యాయస్వేత్యస్య మంత్రస్య గౌతమఋషిః, చంద్రో దేవతా, గాయత్రీ ఛందః, యజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతాసహిత చంద్రగ్రహప్రసాదసిద్ధ్యర్థే చంద్ర గ్రహారాధనే వినియోగః. శ్లో॥ ఆగ్నేయభాగే సరథోదశాశ్వశ్చాత్రేయజో యామున దేశజశ్చ, ప్రత్యఙ్ముఖస్థ శ్చతుర శ్రపీఠే గదాధరాంగోహిమవత్స్వభావః. శ్వేతాంబర శ్వేతవపుః కిరీటి శ్వేతద్యుతి ర్దండధరో ద్విబాహుః, చంద్రోఽమృతాత్మా వరదః కిరీటీ శ్రేయాంసిమహ్యాం విదధాతు దేవః. ఓం ఆప్యాయ స్వసమేతుతే విశ్వతస్సోమ వృష్టియం భవా వాజస్య సంగధే. ఓం భూర్భువస్సువః, చంద్రగ్రహేహాగచ్ఛ. చంద్రగ్రహం, శ్వేతవర్ణం, శ్వేతగంధం, శ్వేతపుష్పం, శ్వేతమాల్యాంబరధరం, శ్వేతచ్ఛత్ర

ధ్వజపతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం దశాశ్వరథవాహనం, ప్రత్యఙ్ముఖం, ద్విభుజం దండధరం, యాముళ దేశాధిపతిం, ఆత్రేయసగోత్రం, సౌమ్యసంవత్సరే కార్తికమాసే శుక్ల పక్షే పౌర్ణమాస్యామిందువాసరే కృత్తికానక్షత్రజాతం, కర్కటరాశ్యధిపతిం, కిరీటినం సుఖాసీనం, పత్నీపుత్రపరివార సమేతం, గ్రహమండలే ప్రవిష్ట మస్మిన్నధికరణే సూర్యగ్రహవాస్యాగ్నే యదిగ్భాగే, సమచతురశ్రమ మండలే స్థాపిత రజత ప్రతిమారూపేణ చంద్రగ్రహమావాహయామి స్థాపయామి పూజయామి, ఓం అప్సుమేసోమో అబ్రవీ దంతర్విశ్వాని భేషజ, అగ్నిం చ విశ్వశంభువమాపశ్చ విశ్వభేషజీః, చంద్రగ్రహాధి దేవతాః సాంగాః సాయుధాః సవాహనాః సశక్తిః పుత్రపరివారసమేతాః చంద్రగ్రహస్య దక్షిణతః అపః ఆవాహయామి స్థాపయామి పూజయామి. ఓం గౌరీమిమాయ సలిలాని తక్షత్యేకపదీ ద్విపదీసాచతుష్పదీ, అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమే వ్యోమన్. చంద్రగ్రహ ప్రత్యధిదేవతాం, సాంగాం, సాయుధాం సవాహనాం, సశక్తిం, పుత్ర పరివారసమేతాం చంద్రగ్రహ స్యోత్తరతః గౌరీ మావాహయామి స్థాపయామి పూజయామి.

3. అగ్నిర్మూర్ధేత్యస్య మంత్రస్య విరూప ఋషిః అంగారకగ్రహో దేవతా, త్రిష్టుంప్ఛందః యజమానస్యాధి దేవతా ప్రత్యధిదేవతా సహిత అంగారక గ్రహప్రసాదసిద్ధ్యర్థే అంగారక గ్రహారాధనే వినియోగః. శ్లో॥ యామ్యే గదా శక్తిధరశ్శ శూలీ వరప్రదోయామ్య ముఖోఽ తిరిక్తంః, కుజస్య వంతీవిషయ స్త్రికోణ స్తస్మిన్ భరద్వాజకులే ప్రసూతః. రక్తాంబరో రక్తవపుః కిరీటీ చతుర్భుజో మేషగమో గదా భృత్, ధరాసుత శ్శక్తిధరశ్చశూలీ సదా మమ స్యా ద్వరదః ప్రశాంతః, ఓం అగ్నిర్మూర్ధా దివః కకుత్పతిః ప్రథివ్యా అయం, అపాగ్ం రేతాగ్ంసి జిన్వతి, ఓం భూర్భువస్సువః, అంగారకగ్రహేహాగచ్ఛ. అంగారకగ్రహం, రక్తవర్ణం, రక్తగంధం, రక్తపుష్పం, రక్తమాల్యాంబరధరం, రక్తచ్ఛత్రధ్వజ పతాకాదిశోభితం, దివ్యరథసమా రూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం, మేషవాహనం, దక్షిణాభిముఖం, చతుర్భుజం, గదాశూలశక్తిధరం, అవంతీదేశాధిపతిం, భారద్వాజసగోత్రం, రాక్షసనామాసంవత్సరే ఆషాఢమాసే శుక్లపక్షే దశమ్యాం భౌమవాసరే అనూరాధా నక్షత్రజాతం, మేషవృశ్చికరాశ్యధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్రపరివార సమేతం, గ్రహమండలే ప్రవిష్ట మస్మిన్నధికరణే, సూర్యగ్రహస్య దక్షిణ దిగ్భాగే త్రికోణాకార మండలే స్థాపితతామ్ర ప్రతిమారూపేణ అంగారక గ్రహమావాహయామి స్థాపయామి పూజయామి. ఓం స్యోనా పృథివీభవా నృక్షరా నివేశనీ, యచ్ఛానశ్శర్మసప్రథాః అంగారక గ్రహాధిదేవతాం, పృథివీం, సాంగాం, సాయుధాం, సవాహనాం, సశక్తిం, పుత్రపరివారసమేతాం, అంగారక గ్రహస్య దక్షిణతః పృథివీ మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం క్షేత్రస్య పతినా వయగ్ం. హితే నేవ జయామసీ గా



మశ్వం పోషయిత్వాసనో మృడాతీదృశే, అంగారకగ్రహ ప్రత్యధిదేవతాం, క్షేత్రపాలకం, సాంగం సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీపుత్ర పరివారసమేతం, అంగారక గ్రహస్యోత్తరతః క్షేత్రపాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

4. ఉద్బుధ్యస్వేత్యస్య మంత్రస్య, ప్రస్కణ్వఋషిః, బుధగ్రహోదేవతా త్రిష్టుప్ఛందః. యాజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతాసహిత బుధగ్రహప్రసాదసిద్ధ్యర్థే బుధగ్రహారాధనే వినియోగః. శ్లో॥ ఉదఙ్ముఖో మాగధ దేశజాత శ్చాత్రేయగోత్రశ్శర మండలస్థః, సఖడ్గ చర్మోరుగదాధరోజ్ఞ స్స్వీశావభాగే వదర స్సుపీతః. పీతాంబరః పీతవపుః కిరీటీ చతుర్భుజో దండధరశ్చ సౌమ్యః, చర్మాసిదృక్సోమసుతస్సుమేరో స్సింహాధిరూఢో వరదో బుధశ్చ. ఓం ఉద్బుధ్య స్వాగ్నే ప్రతిజాగృహ్యాన మిష్టాపూర్తే సగ్ం సృజేధామయం చ పునః కృణ్వగ్గ్ం స్త్యాపితరం యువాన మన్వాతాగ్ం సీ త్వయి తంతుమేతం ఓం భూర్భువస్సువః, బుధ గ్రహేహాగచ్ఛ బుధగ్రహం, పీతవర్ణం, పీతగంధం, పీతపుష్పం, పీతమాల్యాంబరధరం, పీతచ్ఛత్ర ధ్వజపతాకాదిశోభితం, దివ్యరథసమారూఢం మేరుం ప్రదక్షిణీ కుర్వాణాం సింహ వాహనం, ఉదఙ్ముఖం, మగధ దేశాధిపతిం, చతుర్భుజం, ఖడ్గ చర్మాంబరధరం ఆత్రేయసగోత్రం, ఆంగీరసనామ సంవత్సరే మార్గశీర్షమాసే శుక్లపక్షే సప్తమ్యాం సౌమ్యవాసరే పూర్వాభాద్రా నక్షత్రజాతం, మిథున కన్యా రాశ్యధిపతిం కిరీటినం. సుఖాసీనం, పత్నీ పుత్ర పరివారసమేతం. గ్రహమండలే ప్రవిష్టమస్మిన్నధికరణే సూర్యగ్రహస్య ఈశాన్య దిగ్భాగే, బాణాకారమండలే, స్థాపిత కాంస్యప్రతిమా రూపేణ బుధగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం ఇదం విష్ణు ర్విచక్రమే త్రేధా నిదధే పదం. సమూఢ మస్య పాగ్ం సురే, బుధగ్రహాధి దేవతాం, విష్ణుం, సాంగం, సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీపుత్ర పరివారసమేతం, బుధగ్రహస్య దక్షిణతః విష్ణు మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం సహస్రశీర్షాపురుషః, సహస్రాక్ష స్సహస్రపాత్, సభూమిం విశ్వతో వృత్వా, అత్యతిష్ఠ ద్దశాంగులం, బుధగ్రహప్రత్యధి దేవతాం నారాయణం, సాంగం, సాయుధం, సహవానం, సశక్తిం, పత్నీ పుత్రపరివార సమేతం బుధగ్రహస్యోత్తరతః నారాయణ మావాహయామి స్థాపయామి పూజయామి.

5. బృహస్పతే అతియదర్యేత్యస్య మంత్రస్య, గృత్సమద ఋషిః, బృహస్పతి గ్రహోదేవతా, త్రిష్టుప్ఛందః, యజమానస్య అధిదేవతా ప్రత్యధిదేవతా సహిత బృహస్పతి గ్రహప్రసాదసిద్ధ్యర్థే బృహస్పతి గ్రహారాధనే వినియోగః. శ్లో॥ సౌమ్యే సుదీర్ఘే చతురశ్రపీఠే రథేఽఙ్గిరాః పూర్వముఖ స్వభావః, దండాక్షమాలాజలపాత్రధారీ సింధ్వాఖ్య దేశే వరద స్సుజీవః. పీతాంబరః పీతవపుః కిరీటీ చతుర్భుజో దేవగురుః ప్రశాంతః, తథాసిదండం చ కమండలుం చ తథాక్ష సూత్రం వరదోఽస్తు మహ్యాం. ఓం బృహస్పతే అతియదర్యో అర్హాద్ద్యుమద్విభాతి క్రతుమజ్జనేషు, యద్దీదయచ్ఛవసర్త

ప్రజాత తదస్మాసు ద్రవిణం దేహిం చిత్రం ఓం భూర్భువస్సువః బృహస్పతి గ్రహేహాగచ్ఛ, బృహస్పతి గ్రహం, పీతవర్ణం, పీతగంధం, పీతపుష్పం, పీతమాల్యాం బరధరం, పీత చ్ఛత్ర ధ్వజ పతాకాది శోభితం, దివ్యరథమారూఢం, మేరుం ప్రదక్షిణీకుర్వాణం, పూర్వాభిముఖం, పద్మాసనస్థం, చతుర్భుజం, దండాక్షమాలా ధారిణం, సింధుద్వీపదేశాధిపతిం, ఆంగీరసగోత్రం, ఆంగీరసనామ సంవత్సరే వైశాఖమాసే శుక్లపక్షే ఏకాదశ్యాం గురువాసరే ఉత్తరానక్షత్రజాతం, ధనుర్మీన రాశ్యధిపతిం, కిరీటినం, సుఖాసీనం, పత్నీపుత్ర పరివార సమేతం, గ్రహమండలే ప్రవిష్టమస్మిన్నధికరణే సూర్య గ్రహస్యోత్తర దిగ్భాగే దీర్ఘచతురస్ర మండలే స్థాపిత త్రపుప్రతిమా రూపేణ బృహస్పతిగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తా ద్వీసీమత స్సురుచో వేన ఆవః, సబుధ్నియా ఉపమా అస్య విష్ఠా స్సతశ్చ యోని మసత శ్చ వివః. బృహస్పతి గ్రహాధి దేవతాం బ్రహ్మాణం సాంగం, సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీ పుత్ర పరివారసమేతం బృహస్పతిగ్రహస్య దక్షిణతః బ్రహ్మాణ మావాహయామి స్థాపయామి పూజయామి, ఓం ఇంద్రంవో విశ్వత స్పరిహవామహే జనేభ్యః అస్మాకమస్తు కేవలః, బృహస్పతి గ్రహప్రత్యధి దేవతాం ఇంద్రం, సాంగం, సాయుధం, సవాహనం, సశక్తిం, పత్నీ పుత్ర పరివారసమేతం బృహస్పతిగ్రహస్యఉత్తరతః, ఇంద్రమావాహయామిస్థాపయామి పూజయామి.

6. శుక్రంతే అన్యదిత్యస్య మంత్రస్య, భరద్వాజ ఋషిః, శుక్రగ్రహోదేవతా, త్రిష్టుప్ఛందః, యజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతా సహిత శుక్రగ్రహ ప్రసాదసిద్ధ్యర్థే శుక్రగ్రహారాధనే వినియోగః. శ్లో॥ ప్రాచ్యాం భృగుర్భోజకటి ప్రదేశ స్స భార్గవః పూర్వముఖ స్వభావః, స పంచకోణేశ రథాధిరూఢో దండాక్షమాలా వరదోఽంబుపాత్రః శ్వేతాంబర, శ్వేతవపుః కిరీటీ చతుర్భుజో దైత్యగురుః ప్రశాంతః, తథాసి దండం చ కమండలుం చ తథాక్షసూత్రం వరదోఽస్తు మహ్యాం. ఓం శుక్రం తే అన్యద్యజతం తే అన్యద్విషురూపే అహనీ ద్యౌరివాసి, విశ్వాహి మాయా అవసి స్వధావో భద్రాతే పూష న్నిహరాతి రస్తు. ఓం భూర్భువస్సువః, శుక్ర గ్రహేహాగచ్ఛ, శుక్రగ్రహం, శ్వేతవర్ణం, శ్వేతగంధం, శ్వేతపుష్పం, శ్వేతమాల్యాంబరధరం, శ్వేతచ్ఛత్రధ్వజపతాకాది శోభితం, దివ్యరథసమారూఢం, మేరుం ప్రదక్షిణీ కుర్వాణం, పూర్వాభిముఖం, పద్మాసనస్థం, చతుర్భుజం, దండాక్షమాలా జటావల్కధారిణం, కాంభోజదేశాధిపతిం భార్గవసగోత్రం, పార్థివసంవత్సరే శ్రావణమాసే శుక్లపక్షే అష్టమ్యాం భృగువాసరే, స్వాతీనక్షత్రజాతం తులావృషభరాశ్యధిపతిం కిరీటినం సుఖాసీనం పత్నీపుత్ర పరివార సమేతం, గ్రహమండలే ప్రవిష్ట మస్మి న్నధికరణే సూర్యగ్రహస్య ప్రాగ్భాగే పంచకోణాకారమండ లేస్థాపితసీసప్రతిమా రూపేణ శుక్రగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం ఇంద్రాణీ మాసునారిషు



సుపత్నీ మహ మశ్రువం, నహ్యస్యా అపరం చన జరసా మరతేపతిః. శుక్రగ్రహాధి దేవతా మింద్రాణీం సాంగాం సాయుధాం సవాహనాం సశక్తిం పతిపుత్రపరివార సమేతాం శుక్ర గ్రహస్య దక్షిణతః ఇంద్రాణీ మావాహయామి స్థాపయామి పూజయామి ఓం ఇంద్రమరుత్వాంత మిహ పాహి సోమం యథా శార్యాతే అపి బస్సుతస్య, తవ ప్రణీతీ తవశూరశర్మన్నా వివాసంతి కవయస్సుయజ్ఞాః. శుక్రగ్రహప్రత్యధి దేవతాం ఇంద్ర మరుత్వాంతం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం శుక్రగ్రహస్య ఉత్తరతః ఇంద్రమరుత్వాంత మావాహయామి స్థాపయామి పూజయామి.

7. శమగ్ని రగ్నిభి రిత్యస్య మంత్రస్య, హిళింభిషి ఋషిః, శనైశ్చరగ్రహో దేవతా, ఉష్ణిక్ఛందః, యజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతా సహిత శనైశ్చరగ్రహ ప్రసాద సిద్ధ్యర్థే శనైశ్చరగ్రహారాధనే వినియోగః. శ్లో॥ చాపాసనో గృధ్రరథ స్సునీలః ప్రత్యఙ్ముఖః కాశ్యపజః ప్రతీచ్యాం, సశూల చాపేషు వరప్రదశ్చ సౌరాష్ట్రదేశే ప్రభవశ్చ సౌరీ. నీలద్యుతిర్నీలవపుః కిరీటీ గృధ్రస్థితశ్చాపకరో ధనుష్మాన్, చతుర్భుజ స్సూర్యసుతః ప్రశాంత స్సచాస్తుమహ్యాం వరమందగామీ. ఓం శమగ్ని రగ్నిభి స్కర చ్ఛన్న స్తపతు సూర్యః, శంవా తోవా త్వరపా అపస్త్రిధః. ఓం భూర్భువస్సువః, శనైశ్చరగ్రహేహాగచ్ఛ, శనైశ్చరగ్రహం, నీలవర్ణం, నీలగంధం, నీలపుష్పం, నీలమాల్యాంబరధరం, నీలచ్ఛత్ర ధ్వజపతాకాది శోభితం, దివ్యరథ సమారూఢం, మేరుం ప్రదక్షిణీకుర్వాణం చాపాసనస్థం ప్రత్యఙ్ముఖం, గృధ్రరథం, చతుర్భుజం శూలాయుధధరం, సౌరాష్ట్ర దేశాధిపతిం, కాశ్య పసగోత్రం, విభవసంవత్సరే పౌషమాసే శుక్లపక్షే నవమ్యాం స్థిరవాసరే భరణీనక్షత్రజాతం మకరకుంభ రాశ్యధిపతిం, కిరీటినం సుఖాసీనం పత్నీ పుత్రపరివార సమేతం గ్రహమండలే ప్రవిష్ట మస్మి న్నధికరణే సూర్యగ్రహస్య పశ్చిమదిగ్భాగే ధనురాకారమండలే స్థాపిత అయః ప్రతిమా రూపేణ శనైశ్చర గ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం యమాయ సోమగ్ం సునుత యమాయ జుహుతాహవిః, యమగ్ం హయజ్ఞో గచ్ఛత్యగ్నిదూతో అరంకృతః శనైశ్చర గ్రహాధి దేవతాం యమం సాంగం సాయుధం సవాహనం శక్తిం పత్నీపుత్ర పరివారసమేతం శనైశ్చరగ్రహ్యస్య దక్షిణతః యమమావాహయామి స్థాపయామి పూజయామి. ఓం ప్రజాపతే నత్వదేతా న్యన్యో విశ్వాజాతాని పరితా బభూవ, యత్కా మాస్తే జుహుమస్తన్నో అస్తు వయగ్గ్ స్యామ పతియోరయీణాం. శనైశ్చరగ్రహప్రత్యధి దేవతాం ప్రజాపతింసాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం శనైశ్చరగ్రహస్యోత్తరతః ప్రజాపతి మావాహయామి స్థాపయామి పూజయామి.

8. కయానశ్చిత్రేత్యస్య మంత్రస్య, వామదేవఋషిః, రాహుగ్రహో దేవతా, గాయత్రీ చ్ఛందః, యజమానస్యాధి దేవతా ప్రత్యధిదేవతాసహిత రాహుగ్రహ ప్రసాదసిద్ధ్యర్థే రాహుగ్రహారాధనే వినియోగః. శ్లో॥ పైఠీనసో బర్బర దేశ జాతశ్శూర్పాస

నస్సింహగతస్వభావః, యామ్యానసోనైర్ ఋతి దిక్క రాళో వరప్రదశ్శూల సచర్మఖడ్గః. నీలాంబరో నీలవపుః కిరీటీ కరాళవక్త్రః కరవాల శూలీ, చతుర్భుజ శ్చర్మధరశ్చ రాహు స్సింహాధిరూఢో వరదోఽస్తు మహ్యాం. ఓం కయానశ్చిత్ర ఆభువ దూతీ సదా వృధస్సఖా, కయా శచిష్ఠయా వృతా. ఓం భూర్భువస్సువః రాహుగ్రహేహాగచ్ఛ, రాహుగ్రహం, నీలవర్ణం, నీలగంధం, నీలపుష్పం నీలమాల్యాంబరధరం, నీలచ్ఛత్రధ్వజపతాకాది శోభితం దివ్యరథ సమారూఢం మేరు మప్రదక్షిణీకుర్వాణం నైరీఋతిముఖం, శూర్పాసనస్థం చతుర్భుజం కరాళవక్త్రం ఖడ్గచర్మధరం పైఠీనస గోత్రం బర్బర దేశాధిపతిం రాక్షసనామసంవత్సరే భాద్రపద మాసే కృష్ణపక్షే చతుర్దశ్యాం భానువాసరే విశాఖా నక్షత్ర జాతం సింహరాశి ప్రయుక్తం కిరీటినం సుఖాసీనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం గ్రహమండలే ప్రవిష్ట మస్మిన్నధికరణే సూర్యగ్రహస్య నైర్ ఋతిదిగ్భాగే శూర్పాకారమండలే స్థాపితలోహ ప్రతిమా రూపేణ రాహుగ్రహ మావాహయామి స్థాపయామి పూజయామి, ఓం ఆయంగౌపృశ్ని రక్రమీదసదన్మాతర స్సువః, పితరం చ ప్రియత్సువః. రాహుగ్రహాది దేవతాం గాం సాంగాం సాయుధా సవాహనాం సశక్తిం పుత్రపరివార సమేతాం రాహుగ్రహస్య దక్షిణతః గా మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం నమో అస్తు సర్పేభ్యో యేకేచ పథివీ మను, యేఽంతరిక్షేయే దివి తేభ్య స్సర్పేభోయ నమః. రాహుగ్రహ ప్రత్యధిదేవతాం సర్పం సాంగం సాయుధం సహవానం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం రాహుగ్రహస్య ఉత్తర సర్ప మవాహయామి స్థాపయామి పూజయామి.

9. కేతుం కృణ్వన్ని త్యస్య మంత్రస్య, మధుచ్ఛంద ఋషిః. కేతుగణో దేవతా గాయత్రీచ్ఛందః, యజమానస్యాధి దేవతా ప్రత్యధి దేవతా సహిత కేతుగణ ప్రసాదసిద్ధ్యర్థే కేతుగణారాధనే వినియోగః. శ్లో॥ ధ్వజాసనో జైమినిగోత్ర జోంత ర్వేదేషు దేశేషువిచిత్రవర్ణః. యామ్యాననో వాయుదిశః ప్రఖడ్గశ్చర్మాసిభిశ్చాష్టసుతశ్చ కేతః, ధూమ్రోద్విబాహుర్వరదో గదాభృద్గృధ్రాసనస్థోవిక్ర తాననశ్చ. కిరీట కేయూర విభూషితాంగ స్సచాస్తుమే కేతుగణః ప్రశాంతః. ఓం కేతుం కృణ్వన్న కేతవే పేశోమర్యా అపేశసే, సముషద్భిరజాయథాః. ఓం భూర్భువస్సువః, కేతుగణేహాగచ్ఛ. కేతుగణం చిత్రవర్ణం చిత్రగంధం చిత్రపుష్పం చిత్రమాల్యాంబరధరం చిత్రచ్ఛత్ర ధ్వజపతాకాది శోభితం దివ్యరథసమారూఢం మేరు మప్రదక్షిణీకుర్వాణం ధ్వజాసనస్థం దక్షిణాభిముఖం అంతర్వేది దేశాధిపతిం ద్విబాహుం గదాధరం జైమినిగోత్రం రాక్షసనామ సంవత్సరే చైత్రమాసే కృష్ణపక్షే చతుర్దశ్యా మిందు వాసరే రేవతీ నక్షత్రజాతం కర్కటక రాశిప్రయుక్తం సింహాసనాసీనం గ్రహమండలే ప్రవిష్ట మస్మిన్నధికరణే సూర్యగ్రహస్య వాయవ్యదిగ్భాగే ధ్వజాకార మండలే స్థాపితపంచలోహ ప్రతిమా రూపేణ కేతుగణ మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం సచిత్ర



చిత్రం చితయంతమస్మే చిత్రక్షత్ర చిత్రతమం వయోధాం, చం ద్రం రయిం పురువీరం బృహంతం చంద్రచంద్రాభిర్గృణతే దువస్య. కేతుగణాధి దేవతాం చిత్రగుప్తం సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం కేతుగణస్య దక్షిణతః చిత్రగుప్త మావాహయామి స్థాపయామి పూజయామి. ఓం బ్రహ్మాదేవానాం పదవీః కవీనామృషి ర్విప్రాణాం మహిషోమృగాణాం, శ్యేనో గృధ్రాణాగ్ం స్వధితి ర్వనానాగ్ం సోమః పవిత్ర మత్యేతి రేభన్ కేతుగణప్రత్యధి దేవతాం బ్రహ్మాణం సాంగం సాయుధ సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం కేతుగణ స్యోత్తరతః బ్రహ్మాణ మావాహయామి స్థాపయామి పూజయామి.

అధి దేవతా ప్రత్యధిదేవతాసహిత ఆదిత్యాది నవగ్రహ దేవతాభ్యో నమః, ధ్యాయామి, ఆవాహయామి రత్నసింహాసనం సమర్పయామి, పాద్యం సమర్పయామి అర్ఘ్యం సమర్పయామి, ఆచమనీయం సమర్పయామి, స్నానం సమర్పయామి, శుద్ధాచమనీయం సమర్పయామి. వస్త్ర సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి ధూప మాఘ్రాపయామి, దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, మంత్రపుష్పం సమర్పయామి.

అధిదేవతా ప్రత్యధి దేవతాసహిత ఆదిత్యాది నవగ్రహ దేవతా ప్రసాదసిద్ధిరస్తు.

## ఇంద్రాద్యష్టదిక్పాలక పూజా

1. ఓం ఇంద్రంవో విశ్వతస్పరిహవామహే జనేభ్యః అస్మాకమస్తు కేవలః సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం ఇంద్రం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

2. ఓం అగ్నిం దూతం వృణీమహే హోతారం విశ్వవేదసం, అస్య యజ్ఞస్య సుక్రతుం. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం అగ్నిం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

3. ఓం యమాయ సోమగ్ం సునుత యమాయ జుహుతాహవిః, యమగ్ం హయజ్ఞోగచ్ఛత్యగ్నిదూతో అరంకృతః. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీ పుత్ర పరివారసమేతం యమం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

4. ఓం మోషుణఃపరాపరా నిర్ ఋతిర్దుర్హణావధీత్, పదీష్టతృష్ణయా సహ. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం నిర్ ఋతిం దిక్పాలకమావాహయామి స్థాపయామి పూజయామి.

5. ఓం ఇమం మేవరుణ శృధీహవ మద్యా చ మృడయ, త్వా మవస్యు రాచకే. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం వరుణం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

6. ఓం తవవాయ వృతస్పతేత్వష్టుర్జామాత రద్భుత. అవాం స్యా వృణీమహే సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం వాయు దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

7. ఓం సోమో ధేనుగ్ం సోమో అర్వంత మాశుగ్ం సోమో వీరం కర్మణ్యాం దదాతు, సాదన్యం వితధ్యగ్ం సభేయం పితు శ్రవణం యోదదాశ దస్మై. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం కుబేరం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

8. ఓం తమీశానం జగతస్తస్థుష్పతిం ధియం జిన్వమనసే హూమహే వయం. పూషానో యథా వేదసామ సద్వృధే రక్షితా పాయు రదబ్దస్స్వస్తయే. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం ఈశానం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

ఇంద్రాద్యష్టదిక్పాలక దేవతాభ్యో నమః ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాద్యం సమర్పయామి, అర్ఘ్యం సమర్పయామి, ఆచమనీయం సమర్పయామి, స్నపయామి, వస్త్రం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి, ధూపమాఘ్రాపయామి, దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, మంత్రపుష్పం సమర్పయామి. ఇంద్రాద్యష్టదిక్పాలక దేవతా ప్రసాదసిద్ధిరస్తు.

## సత్యనారాయణ పూజా

పిదప సత్యనారాయణ ప్రతిమను తములపాకున ఉంచి ఈ క్రింది విధముగా పంచామృతములతో శోధనము చేయవలెను.

1. ఆప్యాయస్వేతి క్షీరం. ఆప్యాయస్వసమేతుతే విశ్వతస్సోమ వృష్ణియం, భవా వాజస్య సంగథే. 2. దధిక్రావుణ్ణ ఇతి దధి. దధిక్రావుణ్ణో అకారిషం, జిష్ణోరశ్వస్య వాజినః సురభినో ముఖాకరత్రృణ ఆయూగ్ంషి తారిషత్. 3. శుక్రమసీత్యాజ్యం. శుక్రమసిజ్యోతిరసి తేజోసి దేవోవ స్సవితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్య రశ్మిభిః. 4. మధువాతా ఋతాయేతి మధు. మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః, మాధ్వీర్నస్సంత్వోషధీః, మధునక్తముతోమసి మధుమత్పార్థివగ్ం రజః, మధుద్యౌరస్తునః పితా, మధుమాన్నోవనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః, మాధ్వీర్గావో భవంతునః. 5. స్వాదుః పవస్వేతి శుద్ధోకం, స్వాదుః పవస్య దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహవేతునామ్నే, స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతియే మధుమాగ్ం అదాభ్యః. ఆపోహిష్ఠేతి శుద్ధోదకస్నానం, ఆపోహిష్ఠా మయోభువస్తాన ఊర్జేదధాతన, మహేరణాయ చక్షసే, యోవశ్శివతమోరస స్తస్య భాజయతే హనః, ఉశతీరివ మాతరః, తస్మా అరంగ మామవో యస్య క్షమాయ జిన్వథ, ఆపోజనయథాచనః.



## ప్రాణప్రతిష్ఠాపనం కరిష్యే

ఓం అస్య శ్రీప్రాణప్రతిష్ఠాపన మహామంత్రస్య బ్రహ్మ విష్ణు మహేశ్వరా ఋషయః, ఋగ్యజుస్సామాధర్వణాని ఛందాంసి, ప్రాణశ్శక్తిః, పరాదేవతా హ్రాం బీజం, హ్రీం శక్తిః, క్రోం కీలకం, శ్రీసత్యనారాయణ ప్రాణప్రతిష్ఠా జపే వినియోగః. హ్రాం అంగుష్ఠాభ్యాం నమః, హ్రీం తర్జనీభ్యాం నమః. హ్రూం మధ్యమాభ్యాం నమః. హ్రైం అనామికాభ్యాం నమః, హ్రౌం కనిష్ఠి కాభ్యాంనమః, హ్రః కరతలకర పృష్ఠాభ్యాంనమః, హ్రాం హృదయాయ నమః, హ్రీం శిరసే స్వాహా, హ్రూం శిఖాయైవషట్, హ్రైం కవచాయహుం, హ్రౌం నేత్రత్రయాయవౌషట్, హ్రః అస్త్రాయఫట్, భూర్భువస్సువరోమితి దిగ్బంధః, ధ్యానం. శ్లో॥ శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం, లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యాన గమ్యం వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం. ఓం హ్రాం హ్రీం క్రోం యం రం లం వం శం షం హం ళం క్షం శ్రీసత్యనారాయణ ప్రాణ ఇహ ప్రాణ ఓం హ్రాం హ్రీం క్రోం శ్రీ సత్యనారాయణ సర్వేంద్రియాణి వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణ, ఇహైవాగత్య సుఖం చిరంతిష్ఠంతు స్వాహా, ఓం అసునీతే పునరస్మాసు చక్షుఃపునః ప్రాణ మిహనో దేహి భోగం జ్యోక్ప శ్యేమసూర్య ముచ్చరంత మనుమతే మృడయానస్స్వస్తి, అమృతం వైప్రాణ అమృత మాపః ప్రాణానేవ యథాస్థానము పాహ్వాయతే. సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీపుత్ర పరివార సమేతం శ్రీ సత్యనారాయణమావాహయామి స్థాపయామి పూజాయామి.

**ధ్యానం** - శ్లో॥ ధ్యాయేత్సత్యం గుణాతీతం గుణత్రయ సమన్వితం, లోకనాథం త్రిలోకేశం కౌస్తుభాభరణం హరిం. పీతాంబరం నీలవర్ణం శ్రీవత్సపదభూషితం, గోవిందం గోకులానందం బ్రహ్మాద్యైరభిపూజితం శ్రీసత్యనారాయణ స్వామినే నమః ధ్యానం సమర్పయామి.

**ఆవాహనం** - ఓం సహస్రశీర్ షాపురుషః, సహస్రాక్షస్సహస్రపాత్. సభూమిం విశ్వతో వృత్వా, అత్యతిష్ఠ ద్దశాంగులమ్. శ్లో॥ జ్యోతి శ్శాంతం సర్వలోకాంతరస్థ మోంకారాఖ్యం యోగిహృద్ధ్యానగమ్యం, సాంగం శక్తిం సాయుధం భక్తిసేవ్యం సర్వాకారం విష్ణుమావాహయామి.

**ఆసనం** - ఓం పురుష ఏవేదగ్ం సర్వం, యద్భూతం యచ్చభవ్యం, ఉతామృతత్వస్యేశానః, యదన్నే నాతి రోహతి. శ్లో॥ కల్పద్రుమూలే మణివేదిమధ్యే సింహాసనం స్వర్ణమయం విచిత్రం, విచిత్ర వస్త్రావృతమచ్యుత ప్రభో గృహాణ లక్ష్మీధరణీసమన్విత. శ్రీసత్యనారాయాణస్వామినేనమః, రత్నసింహాసనం సమర్పయామి.

**పాద్యం** - ఏతావాన స్యమహిమా అతో జ్యాయాగ్శ్చ పూరుషః పాదోస్య

విశ్వభూతాని, త్రిపాదస్యామృతందివి. శ్లో॥ నారాయణ నమస్తేస్తు నరకార్ణవ తారక పాద్యం గృహాణ దేవేశ మమ సౌఖ్యం వివర్ధయ. శ్రీ సత్యనారాయణ స్వామినే నమః పాదయోః పాద్యం సమర్పయామి.

**అర్ఘ్యం** - త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః, పాదోస్యేహా భవాత్పునః, తతో విష్వఙ్వ్య క్రామత్ సాశనానశనే అభి.

శ్లో॥ వ్యక్తావ్యక్త స్వరూపాయ హృషీకపతయే నమః, మయానివేదితో భక్త్యా హ్యర్ఘ్యోయం ప్రతిగృహ్యతాం. శ్రీ సత్యనారాయణస్వామినే నమః హస్తయోరర్ఘ్యం సమర్పయామి.

**ఆచమనీయం** - తస్మాద్విరాడజాయత, విరాజో అధిపూరుషః, స జాతోత్య రిచ్యత, పశ్చాద్భూమిమథో పురః. మందాకిన్యాస్తుయద్వారి సర్వపాపహరం శుభం, తదిదం కల్పితం దేవసమ్యగాచమ్యతాం విభో. శ్రీ సత్యనారాయణ స్వామినే నమః ఆచమనీయం సమర్పయామి.

**స్నానం** - యత్పురుషేణ హవిషా, దేవా యజ్ఞ మతన్వత, వసంతో అస్యాసీ దాజ్యం, గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః.

శ్లో॥ తీర్థోదకైః కాంచనకుంభ సంస్థైస్సువాసితైర్దేశ కృపాసార్ద్రైః, మాయార్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జ నిష్ఠ్యూత నదీ ప్రవాహ, శ్రీ సత్యనారాయణ స్వామినే నమః స్నపయామి.

**పంచామృతస్నానం** - ఆప్యాయస్వసమేతు తే విశ్వతస్సోమవృష్ణియం. భవా వాజస్య సంగథే; దధిక్రావుణ్ణో అకారిషం, జిష్ణోరశ్వస్య వాజినః, సురభినో ముఖాకర త్ప్రణ ఆయూగ్ంషి తారిషత్; శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవో వస్సవితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్యరశ్మిభిః. మధువాతా ఋతాయ తే మధుక్షరంతి సింధవః, మాధ్వీర్నస్సంత్వోషధీః, మధునక్త ముతోషసి మధుమత్పార్థివగ్ం రజః, మధు ద్యౌరస్తునః పితా, మధుమాన్నోవనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః, మాధ్వీ ర్గావో భవంతు నః. స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహవేతు నామ్నే, స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే, మధుమాగ్ం అదాభ్యః. స్నానం పంచామృతైర్దేవ గృహాణ పురుషోత్తమ, అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ ప్రణతిప్రియ. శ్రీ సత్యనారాయణస్వామినే నమః పంచామృతస్నానం సమర్పయామి.

**శుద్ధోదకస్నానం** - ఆపో హిష్ఠామయో భువ స్తాన ఊర్జేదధాతన, మహేరణాయ చక్షసే, యోవ శ్శివతమోరస స్తస్య, భాజయతేహనః, ఉశతీరివ మాతరః, తస్మా అరంగమా మవో యస్య క్షయాయ జిన్వథ, ఆపో జనయథాచనః. శ్లో॥ నదీనాం చైవ సర్వాసామానీతం నిర్మలోదకం, స్నానం స్వీకురు దేవేశ మయాదత్తం సురేశ్వర. శ్రీ సత్యనారాయణ స్వామినే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.



**వస్త్రం** - సప్తాస్యాసన్పరిధయః, త్రిస్సప్తసమిధఃకృతాః, దేవాయద్యజ్ఞం తన్వానాః అబధ్నన్పురుషం పశుం. శ్లో॥ వేదసూక్త సమాయుక్తే యజ్ఞసామ సమన్వితే, సర్వవర్ణప్రదే దేవ వాససీ తే వినిర్మితే. శ్రీసత్యనారాయణస్వామినే నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

**యజ్ఞోపవీతం** - తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్, పురుషం జాతమగ్రతః, తేన దేవా అయజంత, సాధ్యా ఋషయశ్చయే, శ్లో॥ బ్రహ్మావిష్ణుమహేశానాం నిర్మితం బ్రహ్మసూత్రకం, గృహాణ భగవన్ విష్ణో సర్వేష్టఫలదోభవ. శ్రీ సత్యనారాయణస్వామినే నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

**గంధం** - తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః, సంభృతం పృషదాజ్యం, పశూగ్ స్తాగ్ శ్చక్రేవాయవ్యాన్, ఆరణ్యాన్ గ్రామ్యా శ్చయే. శ్లో॥ శ్రీఖండం చందనం దివ్యం గంధాఢ్యం సుమనోహరం, విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం. శ్రీ సత్యనారాయణస్వామినే నమః, దివ్య శ్రీచందనం సమర్పయామి.

**ఆభరణం** - తస్మాద్యజ్ఞా త్సర్వ హుతః, ఋచస్సామాని జజ్ఞిరే, ఛందాగ్ంసి జజ్ఞి రే తస్మాత్, యజు స్తస్మాదజాయత. శ్లో॥ హిరణ్యా హార కేయూర గ్రైవేయ మణికంకణైః, సుహారం భూషణై ర్యుక్తం గృహాణ పురుషోత్తమ. శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, ఆభరణం సమర్పయామి.

**పుష్పం** - తస్మాదశ్వా అజాయంత, యే కే చోభయాదతః, గావోహ జజ్ఞిరే తస్మాత్, తస్మాజ్జాతా అజావయః.

శ్లో॥ మల్లికాది సుగంధీని మాలత్యాదీని వై ప్రభో, మయా హృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతాం. శ్రీ సత్యనారాయణస్వామినే నమః, పుష్పాణి సమర్పయామి.

## అథాంగపూజా

ఓం కేశవాయ నమః పాదౌ పూజయామి, ఓం గోవిందాయ గుల్ఫౌ పూజయామి, ఓం ఇందిరాపతయే నమః జంఘే పూజయామి, ఓం అనఘాయ నమః జానునీ పూజయామి, ఓం జనార్దనాయ నమః ఊరూ పూజయామి, ఓం విష్టరశ్రవసే నమః కటిం పూజయామి, ఓం కుక్షిస్థాఖిల భువనాయ నమః ఉదరం పూజయామి, ఓం లక్ష్మీవక్షస్థలాల యాయ నమః వక్షస్థలం పూజయామి, ఓం శంఖచక్రగదా శార్ఙ్గపాణయే నమః బాహూన్ పూజయామి, ఓం కంబు కంఠాయ నమః కంఠం పూజయామి, ఓం పూర్ణేందునిభ వక్త్రాయ నమః వక్త్రం పూజయామి, ఓం కుందకుట్మలదంతాయ నమః దంతాన్పూజయామి, ఓం నాసాగ్రమౌక్తికాయ నమః నాసికాం పూజయామి, ఓం సూర్యచంద్రాగ్ని ధారిణేనమః నేత్రే పూజయామి, ఓం సహస్రశిరసే నమః శిరః పూజయామి, ఓం శ్రీ సత్యనారాయణస్వామినే నమః సర్వాణ్యం గాని పూజయామి.

## అష్టోత్తర శతనామపూజా

(ప్రతీ నామమునకు ముందు "ఓం" అనియు చివర "నమః" అని పఠించవలెను)

నారాయణాయ
నరాయ
శౌరయే
చక్రపాణయే
జనార్దనాయ 5
వాసుదేవాయ
జగద్యోనయే
వామనాయ
జ్ఞానపంజరాయ
శ్రీవల్లభాయ 10
జగన్నాథాయ
చతుర్మూర్తయే
వ్యోమకేశాయ
హృషీకేశాయ
శంకరాయ 15
గరుడధ్వజాయ
నారసింహాయ
మహాదేవాయ
స్వయంభువే
భువనేశ్వరాయ 20
శ్రీధరాయ
దేవకీపుత్రాయ

పార్థసారథయే
అచ్యుతాయ
శంఖపాణయే 25
పరంజ్యోతిషే
ఆత్మజ్యోతిషే
అచంచలాయ
శ్రీవత్సాంకాయ
అఖిలాధారాయ
సర్వలోకపతిప్రభవే
త్రివిక్రమాయ
త్రికాలజ్ఞానాయ
త్రిధామ్నే
కరుణాకరాయ 35
సర్వజ్ఞాయ
సర్వగాయ
సర్వస్మై
సర్వేశాయ
సర్వసాక్షికాయ 40
హరయే
శార్ఙిణే
హరయే

శేషాయ
హలాయుధాయ
సహస్రబాహవే
అవ్యక్తాయ
సహస్రాక్షాయ
అక్షరాయ
క్షరాయ 50
గజారిఘ్నాయ
కేశవాయ
కేశిమర్దనాయ
కైటభారయే
అవిద్యారయే 55
కామదాయ
కమలేక్షణాయ
హంసశత్రవే
అధర్మశత్రవే
కాకుత్థ్సాయ 60
ఖగవాహనాయ
నీలాంబుదద్యుతయే
నిత్యాయ
నిత్యతృప్తాయ
నిత్యానందదాయ

సురాధ్యక్షాయ
నిర్వికల్పాయ
నిరంజనాయ
బ్రహ్మణ్యాయ
పృథివీనాథాయ
పీతవాససే
గుహాశ్రయాయ
వేదగర్భాయ
విభవే
విష్ణవే 75
శ్రీమతే
త్రైలోక్యభూషణాయ
యజ్ఞమూర్తయే
అమేయాత్మనే
వరదాయ 80
వాసవానుజాయ
జితేంద్రియాయ
జితక్రోధాయ
సమదృష్టయే
సనాతనాయ 85
భక్తప్రియాయ

జగత్పూజ్యాయ
పరమాత్మనే
అసురాంతకాయ
సర్వలోకానామంతకాయ
అనంతాయ
అనంతవిక్రమాయ
మాయాధారాయ
నిరాధారాయ
సర్వాధారాయ 95
ధరాధరాయ
నిష్కళంకాయ
నిరాభాసాయ
నిష్ప్రపంచాయ
నిరామయాయ
భక్తవశ్యాయ
మహోదారాయ
పుణ్యకీర్తయే
పురాతనాయ
త్రికాలజ్ఞాయ
విష్టరశ్రవసే
చతుర్భుజాయ

శ్రీ సత్యనారాయణస్వామినే నమః నానావిధ పరిమళ పుష్పాణి సమర్పయామి.

**ధూపం** : యత్పురుషంవ్యదధుః, కతిథావ్యకల్పయన్, ముఖం కిమస్య కౌ బాహూ, కావూరూ పాదావుచ్యేతే. శ్లో॥ దశాంగం గుగ్గులూపేతం సుగంధం సుమనోహరం, ధూపం గృహాణ దేవేశ సర్వదేవనమస్కృత. శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, ధూప మాఘ్రాపయామి.

**దీపం** : బ్రాహ్మణోస్యముఖమాసీత్, బాహూరాజన్యః కృతః, ఊరూ తదస్య యద్వైశ్యః, పద్భ్యాగ్ం శూద్రో అజాయత. శ్లో॥ ఘృతాక్తవర్తిసంయుక్త వహ్నినా యోజితం ప్రియం, దీపం గృహాణ దేవేశ త్రైలోక్యతిమిరాపహమ్. శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, దీపం దర్శయామి.



**నైవేద్యం** : చంద్రమామనసోజాతః, చక్షోస్సూర్యో అజాయత, ముఖాదింద్రశ్చాగ్నిశ్చ, ప్రాణా ద్వాయు రజాయత, శ్లో॥ సౌవర్ణస్థాలిమధ్యే మణిగణఖచితే గోఘృతాక్తాన్ సుపక్వాన్ భక్ష్యాన్ భోజ్యాంశ్చ లేహ్యానపరిమితం సాన్ చోష్యమన్నం నిధాయ, నానాశాకైరుపేతం దధిమధుసగుడ క్షీరపానీయయుక్తం తాంబూలం చాపి విష్ణోః ప్రతిదివస మహం మానసేకల్పయామి. రాజాన్నం సూపసంయుక్తం శాకచోష్య సమన్వితం, ఘృతభక్ష్యసమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతామ్. ఓం భూర్భువస్సువః, ఓం తత్సవితుర్వ రేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్, సత్యంత్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతోపస్తరణమసి, ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయస్వాహా, ఓం ఉదానాయస్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణేస్వాహా, శ్రీ సత్యనారాయణస్వామినే నమః, మహానైవేద్యం సమర్పయామి, అమృతాపిధానమసి, ఉత్తరాపోవనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి.

**తాంబూలం** : నాభ్యా ఆసీదంతరిక్షం, శీర్ష్ణోద్యౌస్సమ వర్తత, పద్భ్యాం భూమి ర్దిశశ్శ్రోత్రాత్, తథాలోకాగ్ం అకల్పయన్, శ్లో॥ పూగీఫలైస్సకర్పూరై ర్నాగవల్లీదళై ర్యుతం, ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్.

శ్రీ సత్యనారాయణస్వామినే నమః, తాంబూలం సమర్పయామి.

**నీరాజనం** : వేదాహమేతం పురుషం మహాంతం, ఆదిత్యవర్ణం తమసస్తు పారే, సర్వాణి రూపాణి విచిత్య ధీరః, నామాని కృత్వాఽభివదన్ యదాస్తే. నర్యప్రజాం మే గోపాయ అమృతత్వాయ జీవసే, జాతాం జనిష్యమాణాం చ అమృతే సత్యే ప్రతిష్ఠితాం, అథర్వపితుం మే గోపాయ రసమన్న మిహాయుషే, అదబ్ధాయో శీతతనో అవిషం నః పితుం కృణు, శగ్గ్స్యపశూన్ మేగోపాయ ద్విపాదో యే చతుష్పదః, అష్టాశఫాశ్చ య ఇహాగ్నే యే చైకశఫా అశుగాః. సప్రథ సభాం మే గోపాయ. యే చ సభ్యాస్సభాసదః, తానింద్రియా వతః కురు సర్వమాయురు పాసతాం. అహే బుధ్నియ మంత్రం మే గోపాయ యమృషయ స్త్రైవిదా విదుః. ఋచస్సామాని యజూగ్ంషి సాహి శ్రీరమృతాసతాం, మానోహిగ్ంసీ జ్జాత వేదో గామశ్వం పురుషం జగత్, అబిభ్రదగ్న ఆగహి శ్రియా మా పరిపాతయ, సమ్రాజం చ విరాజం చాభిశ్రీ ర్యాచ నో గృహే, లక్ష్మీరాష్ట్రస్య యా ముఖే తయా మాసగ్ం సృజామసి. సంతత శ్రీరస్తు, సర్వమంగళాని భవంతు, నిత్య శ్రీరస్తు, నిత్యమంగళాని భవంతు. శ్లో॥ నీరాజనం గృహాణేదం పంచవర్తి సమన్వితం, తేజోరాశిమయం దత్తం గృహాణత్వం సురేశ్వర. శ్రీ సత్యనారాయణస్వామినే నమః కర్పూర నీరాజనం సమర్పయామి.

**మంత్రపుష్పం** : ధాతా పురస్తాద్యముదాజహార, శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః. తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పంథా అయనాయ విద్యతే. ఓం సహస్రశీర్

షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం, విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పద విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిం. విశ్వమేవేదం పురుష ద్విశ్వముపజీవతి, పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతం. నారాయణ మాహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం, నారాయణ పరోజ్యోతి రాత్మానారాయణ పరః, నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః, నారాయణపరో ధ్యాత ధ్యానం నారాయణః పరః, యచ్చ కించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపివా అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణ స్థితః, అనంతమవ్యయం కవిగ్ సముద్రేంతం విశ్వశంభువం, పద్మకోశప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖం, అధో నిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యా ముపరి తిష్ఠతి జ్వాల మాలాకులం భాతి విశ్వస్యాయతనం మహత్, సన్తతగ్ం శిలాభిస్తులంబత్యా కోశసన్నిభం, తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ త్సర్వం ప్రతిష్ఠితం, తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః, సోఽగ్రభు గ్విభజన్తిష్ఠ న్నాహార మజరః కవిః, తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయస్తస్య సంతతా, సంతాపయతి స్వం దేహ మాపాదతలమస్తకః, తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః, నీలతోయద మధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా, నీవారశూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమా, తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః, సబ్రహ్మసశివ స్సహరి స్సేంద్ర స్సోక్షరః పరమస్వరాట్, రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే, నమోవయం వైశ్రవణాయ కుర్మహే, సమేకామాన్కామకామాయ మహ్యం కామేశ్వరో వైశ్రవణో దదాతు, కుబేరాయ వైశ్రవణాయ మహారాజాయ నమః తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః, దివీవ చక్షురాతతం, తద్విప్రాసో విపన్యవో జాగృవాంసస్సమింధతే విష్ణోర్యత్పరమం పదమ్. శ్రీ సత్యనారాయణస్వామినే నమః, సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి.

**ప్రదక్షిణ నమస్కారా** : శ్లో॥ యాని కానిచపాపాని జన్మాంతరకృతాని చ, తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే. పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః, త్రాహిమాంకృపయా దేవశరణాగతవత్సల. అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ, తస్మా త్కారుణ్య భావేన రక్ష రక్ష జనార్దన. ప్రదక్షిణం కరిష్యామి సర్వభ్రమనివారణం సంసారసాగరాన్మాం త్వం ముద్ధరస్వ మహాప్రభో, శ్రీసత్యనారాయణస్వామినే నమః. ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి. ఛత్రం సమర్పయామి, చామరం సమర్పయామి. గీతం శ్రావయామి, నృత్యం దర్శయామి, నాట్యం సమర్పయామి, సమస్తరాజోపచారాన్ సమర్పయామి.

**ప్రార్థనా** : శ్లో॥ అమోఘం పుండరీకాక్షం నృసింహం దైత్యసూదనం, హృషీకేశం జగన్నాథం వాగీశం వరదాయకమ్. సగుణం చ గుణాతీతం గోవిందం గరుడధ్వజం, జనార్దనం జనానంద జానకీవల్లభం హరిమ్, ప్రణమామి సదా భక్త్యా నారాయణ మజం



రం, దుర్గమే విషమే ఘోరే శత్రుణా పరిపీడితే. విస్తారయతు సర్వేషు తథా భయేషు చ, నామాన్యేతాని సంకీర్త్య ఫల మీప్సిత మాప్నుయాత్. సత్యనారాయణం వం వందేఽహం కామదం ప్రభుం, లీలయా నితతం విశ్వం యేన తస్మై మోనమః. శ్రీ సత్యనారాయణస్వామినే నమః, ప్రార్థనా నమస్కారాంసమర్పయామి.

**ఫలం** : శ్లో॥ ఇదం ఫలం మయా దేవ స్థాపితం పురతస్తవ, తేన మే ఫలావాప్తిర్భవేజ్జన్మని జన్మని, శ్రీ సత్యనారాయణ స్వామినే నమః, ఫలం సమర్పయామి.

శ్లో॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు, న్యూనం సంపూర్ణ తాం యాతి సద్యో వందే తమచ్యుతం. మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన, యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే. అనయాధ్యాన ఆవాహనాది షోడశోపచారపూజయా చ భగవాన్సర్వాత్మకః శ్రీ సత్యనారాయణ స్సుప్రీతో వరదోభవతు. శ్రీ సత్యనారాయణ ప్రసాదం శిరసా గృహ్ణామి.

# శ్రీ సత్యనారాయణ వ్రతకథా

## ప్రథమోఽధ్యాయః

శ్లో॥ ఏకదా నైమిశారణ్యే ఋషయశ్శౌనకాదయః,
ప్రపచ్ఛురావతం సర్వే సూతం పౌరాణికం ఖలు.

తా: ఒకానొక సమయమున నైమిశారణ్యమున కూడియున్న మునులు అనేకులు పౌరాణికుఁడగు సూతుని ఇట్లడిగిరి.

శ్లో॥ వ్రతేన తపసా కింవా ప్రాప్యతే వాంఛితం ఫలం,
తత్సర్వం శ్రోతుమిచ్ఛామః కథయస్వ మహామునే.

తా: ఏ వ్రతముచేఁగాని ఏ తపస్సుచేఁగాని కోరిన ఫలము లభించునో దానిని వినఁగోరుచున్నాము; కాన చెప్పుము.

శ్లో॥ నారద దేనైవ సంపృష్టో భగవాన్ కమలాపతిః,
సురర్షయే యథైవాహ తచ్ఛృణుధ్వం సమాహితాః.

తా: ఇది విని సూతుఁడు "తొల్లి యిట్లే నారదుఁ డడుగఁగా భగవంతుఁడగు శ్రీపతి చెప్పినదానిని చెప్పెదను. శ్రద్ధగానాలకింపుఁడు" అని యిట్లుచెప్పెను.

శ్లో॥ ఏకదా నారదో యోగీ పరానుగ్రహకాంక్షయా,
పర్యటన్ వివిధాన్ లోకా న్మర్త్యలోక ముపాగతః.

తా: ఒకానొకప్పుడు నారద మహాయోగి లోకానుగ్రహ కాంక్షతో సకల

లోకములును పరిభ్రమించుచు మార్గవశమున మర్త్యలోకమునకు వచ్చెను.

శ్లో॥ తత్ర దృష్ట్వా జనాన్సర్వాన్ నానాక్లేశ సమన్వితాన్,
నానాయోనిసముత్పన్నాన్క్లిశ్యమానాన్ స్వకర్మభిః.
కేనోపాయేన చైతేషాం దుఃఖనాశో భవిష్యతి,
ఇతి సంచింత్య మనసా విష్ణులోకం గత స్తదా.

తా: ఆ మహాయోగి బహుజన్మ లెత్తుచు అనేక కష్టములను పొందుచున్న జనులందరిని చూచి "వీరి యీ దుఃఖము ఏ యుపాయమున పోవును?" అని చింతించుచు విష్ణులోకమునకు వెడలెను.

శ్లో॥ తత్ర నారాయణం దేవం శుక్ల వర్ణం చతుర్భుజమ్,
శంఖచక్ర గదాపద్మ వనమాలా విభూషితమ్.
దృష్ట్వా తం దేవదేవేశం స్తోతుం సముపచక్రమే,

తా: ఆ మహాయోగి అచ్చట చతుర్భుజుఁడును, శుక్ల వర్ణుఁడును, శంఖచక్రగదా పద్మవనమాలా విభూషితుఁడు నగు శ్రీమన్నారాయణమూర్తిని గాంచి యిట్లు స్తుతించెను.

శ్లో॥ నమో వాఙ్మనసాతీతరూపా యామితశక్తయే.
ఆదిమధ్యాంతహీనాయ నిర్గుణాయ గుణాత్మనే,
సర్వేషామాధిభూతాయ భక్తానామా ర్తినాశినే.

తా: మనస్సున ఊహించుటకు, వాక్కుతో వివరించి చెప్పటకు అతీతమగు రూపము కలిగినటువంటిన్ని, అతీతశక్తి కలిగినటువంటిన్ని, ఆది మధ్యాంత హీనుఁడై నటువంటిన్ని, నిర్గుణుఁడయ్యును గుణాత్ముఁడై నటువంటిన్ని, ప్రపంచమున కంతకు అదియైనటువంటిన్ని, భక్తుల ఆర్తి తొలఁగించునటువంటిన్ని శ్రీమన్నారాయణ మూర్తికి నమస్కారము.

శ్లో॥ శ్రుత్వా స్తోత్రం తతో విష్ణుర్నారదం ప్రత్యభాషత,

తా: శ్రీమహావిష్ణువు ఈ స్తోత్రమును విని నారదునిగురించి యిట్లు చెప్పెను.

శ్రీ భగవానువాచ :

శ్లో॥ కిమర్థమాగతోఽసి త్వం కిం తే మనసి వర్తతే,
కథయస్వ మహాభాగ తత్సర్వం కథయామి తే.

తా: ఓ నారదమహర్షీ! నీవిక్కడ కేల వచ్చితివి? నీ మనస్సున నేమి కోరిక యున్నది ? ఇదియంతయు నెఱింగింతువేని నీ యిచ్ఛ నెరవేర్చెదను.

నారద ఉవాచ:

శ్లో॥ మర్త్యలోకే జనాస్సర్వే నానాక్లేశసమన్వితాః,
నానా యోనిసముత్పన్నాః పచ్యంతే పాపకర్మభిః.



తత్కథం శమయేన్నాథ లఘూపాయేన తద్వద,
శ్రోతుమిచ్ఛామి తత్సర్వం కృపాస్తి యది తే మయి.

తా: ఇది విని నారదుఁడు శ్రీహరిని చూచి "ఓ త్రిజగత్ప్రభూ! మనుష్య లోకమున నెల్లరును నానా యోనులందుఁ బుట్టుచు నానా క్లేశముల ననుభవించుచు ఇట్లు పాపకర్మముల వలన పీడింపఁబడుచున్నారు. వారనుభవించుచున్న ఆ బాధలన్నియు తొలఁగిపోవుటకు తగిన యుపాయ మేమైన నా యెడల నీ కనుగ్రహము కలదేని చెప్పుము" అని యడిగెను.

శ్లో॥ సాధు పృష్టం త్వయా వత్స లోకానుగ్రహకాంక్షయా,
యత్కృత్వాముచ్యతే మోహాత్తచ్ఛృణుష్వవదామితే.
వ్రతమస్తి మహాపుణ్యం స్వర్గ మర్త్యేషు దుర్లభం,
తవ స్నేహాన్మయావత్స ప్రకాశః క్రియతేఽధునా.
సత్యనారాయణస్యేదం వ్రతం సమ్యగ్విధానతః,
కృత్వాసద్యస్సుఖంభుక్త్వాచాముష్మిన్మోక్షమాప్నుయాత్.

తా: ఇందుకు భగవంతుఁడిట్లు చెప్పెను. "వత్సా! నీవు మంచి సంగతి నడిగితివి. సకల లోకముల యెడలను నీకుఁ గల యనుగ్రహము చాల స్తుత్యమైనది. స్వర్గమర్త్యలోకములలో దుర్లభమగు నొక వ్రతము కలదు. నీయెడ నాకుఁ గల స్నేహము వలన దాని నిప్పడు బహిరంగము చేయుచున్నాను. అది సత్యనారాయణ వ్రతము. ఆ వ్రతము విధివిధానముగా చేసినవారు ఇహమున సకల సుఖములును ననుభవించి పరమున మోక్షము పొందుదురు.

నారద ఉవాచ:

శ్లో॥ తచ్ఛ్రుత్వా భగవద్వాక్యం నారదో మునిరబ్రవీత్,
కిం ఫలం కిం విధానం చ కృతం కేనైవ తద్వ్రతమ్.
తత్సర్వం విస్తరాద్బ్రూహి కథం కార్యం చ తద్వ్రతం,

తా: శ్రీహరి ఇట్లు చెప్పఁగా నారదుఁడు మరల అడుగుచున్నాఁడు. "దామోదరా! ఆ వ్రతమునకు ఫలమేమి? దానికి విధాన మేమి? అది మున్నెవరు చేసినారు? అది యెట్లు చేయవలెను?" ఇది యంతయు వివరముగా నెఱిగింపుము.

శ్రీ భగవా నువాచ:

శ్లో॥ దుఃఖశోకాదిశమనం ధనధాన్య వివర్ధనమ్.
సౌభాగ్యసంతతికరం సర్వత్ర విజయప్రదం,
మాఘే వా మాధవే మాసి కార్తి కేవా శుభే దినే.
సంగ్రామారంభ వేళాయాం యదాక్లేశస్య సంభవః,
దారిద్ర్యశమనార్థం చ వ్రతం కార్యం వరేప్సుభిః.

తా: శ్రీమన్నారాయణమూర్తి యిట్లు చెప్పెను. ఆ సత్యనారాయణ వ్రతము దుఃఖమును శమింపఁజేయును. ధనధాన్యములను వృద్ధిపొందించును సౌభాగ్యమును పెంపుచేసి సంతతి కలిగించును. సర్వకాల సర్వావస్థల యందును విజయము కలిగించును. ఆ వ్రతమును వైశాఖమాసమునఁ గాని, మాఘ మాసమునఁ గాని కార్తిక మాసమునఁ గాని శుభదినమున చేయవలెను. యుద్ధమునకు పోవునపుడును, క్లేశములు కలిగినపుడును, దారిద్ర్యము వచ్చినపుడును ఆ వ్రతము చేయుట మంచిది.

శ్లో॥ మాసే మాసే చ కర్తవ్యం వర్షే వర్షేఽథవా పునః,
కర్తవ్యతాస్తి హేవిప్ర యథా విభవసారతః.

తా: నారదయోగీ! ఆ వ్రతము నెలనెలకైనను చేయవచ్చును. సంవత్సరమున కొకమారైనను చేయవచ్చును. ఎవరి స్థితి ననుసరించి వారు చేయవచ్చును.

శ్లో॥ ఏకాదశ్యాం పూర్ణిమాయాం రవిసంక్రమణేపి వా,
వ్రతం కార్యం మునిశ్రేష్ఠ సత్యనారాయణస్య హి.
ప్రాతరుత్థాయ నియతో దంతధావనపూర్వకం,
నిత్య కర్మ విధాయాదా వేవం సంకల్పయేన్నరః.
భగవన్దేవ దేవేశ సత్యనారాయణవ్రతం,
త్వత్ప్రియార్థం కరిష్యామి ప్రసీద కమలాపతే.

తా: సత్యనారాయణవ్రతము పౌర్ణమినాఁడుగాని, ఏకాదశినాఁడుగాని, రవి సంక్రమణమునాఁడు గాని చేయఁదగినది. ప్రాతఃకాలమునందే మేల్కొంచి దంతధావన పూర్వకములగు కాలకృత్యములన్నియు నెఱవేర్చుకొని, మొదట నిత్యకర్మలు పూర్తి చేసుకొని, తరువాత నియతుఁడై "దేవ దేవా! శ్రీ సత్యనారాయణ మూర్తీ! నీ యనుగ్రహము కోరి భక్తి శ్రద్ధలతో నీ వ్రతము చేయుచున్నాను" అని సంకల్పము చేయవలయును.

శ్లో॥ ఏవం సంకల్ప్యమధ్యాహ్నే కృత్వామాధ్యాహ్నికీః క్రియాః
సాయంకాలే పునస్స్నాత్వా యజేద్దేవం నిశాముఖే.
పూజాగృహం సమాసాద్య నానాలంకార శోభితం,
పూజాస్థానవిశుద్ధ్యర్థం గోమయేన విలేపయేత్.
తతః పంచవిధైశ్చూర్ణైః రంగవల్లీం ప్రకల్పయేత్,
తస్యోపరి న్యసే ద్వస్త్రం సదశం నూతనం దృఢమ్.
తండులం తత్ర విన్యస్య తన్మధ్యే కలశం న్యసేత్,
రాజతం వాథవా తామ్రమారకూటేన నిర్మితమ్.
ద్రవ్యాభావే మార్తకం వా విత్తశాఠ్యం న కారయేత్,
తస్యోపరి న్యసే ద్వస్త్రం సదశం నూతనం దృఢమ్,



తా: ఇట్లు సంకల్పముచేసి మధ్యాహ్న సమయమున తత్కాల క్రియలు గూడ నెఱవేర్చుకొని, సాయంకాలమున మరల స్నానముచేసి నిశాముఖమున అనఁగా రాత్రి ప్రారంభకాలమున ఈ వ్రతము చేయవలెను. పూజాగృహమున గోమయముతో నలికి అయిదురంగుల చూర్ణములతో ముగ్గులు పెట్టి కొత్త వస్త్రమొకటి పరిచి, దానిమీద బియ్యముపోసి వానిమధ్య కలశము వెండిదిగాని, రాగిదిగాని, ఇత్తడిదిగాని తుదకు మట్టిదిగాని కావచ్చును. లోభము చూపకుండ తన స్థితి ననుసరించి యీ కలశమును చేయించి, దానిమీఁద మరల క్రొత్త వస్త్రము నుంచవలెను.

శ్లో॥ తస్యోపరి న్యసే ద్దేవం సత్యనారాయణం ప్రభుం.
కర్ష మాత్రసువర్ణేన తదర్థార్థేన వా పునః.
ప్రతిమాం కార యేద్విప్ర సత్యదేవస్య సత్పతేః,
పంచామృ తేన సుస్నాతం మంటపోపరి విన్యసేత్.

తా: ఆ వస్త్రము మీఁద ప్రతిమరూపుఁ డగు సత్యనారాయణస్వామిని ఉంచవలెను. ఆ ప్రతిమ ఒక కర్షము బంగారుతోఁగాని, అర్ధకర్షము లేదా పావుకర్షము - తుదకు శక్తి ననుసరించి బంగారముతో చేయించి పంచామృతములతో నభిషేకించి మంటపమున ఉంచవలెను.

శ్లో॥ విఘ్నేశః పద్మజా విష్ణుః మహాదేవశ్చ పార్వతీ,
ఆదిత్యాది గ్రహాస్సర్వే శక్రాద్యష్ట దిగీశ్వరాః.
అత్రాంగ దేవతాః ప్రోక్తా స్తస్మాదగ్రే ప్రపూజయేత్,

తా: ముందు విఘ్నేశ్వరుని, లక్ష్మిని, విష్ణుమూర్తిని, శివుని, పార్వతిని, సూర్యుఁడు మున్నగు నవగ్రహములను ఇంద్రాద్యష్టదిక్పాలకులను అధిదేవతా ప్రత్యధి దేవతలతోఁ గూడ పూజింపవలయును.

శ్లో॥ అగ్రతః కలశే దేవం వరుణం పృథగర్చయేత్.

తా: ముందుగా కలశమున వరుణదేవుని పూజింపవలెను.

శ్లో॥ గణేశప్రభృతీ న్పంచ కలశస్యోత్తరే న్యసేత్,
ఉదక్సమాప్త్యా సంస్థాప్య పూజనీయాః ప్రయత్నతః.

తా: గణేశ్వరుఁడు మున్నగు అయిదుగురిని కలశమున కుత్తరమున మంత్రములతో ఉదక్సమాప్తిగా ప్రతిష్ఠించి పూజింపవలయును.

శ్లో॥ పూర్వాదిదిక్షు చేంద్రాదీ న్పూజయే చ్ఛుద్ధమానసః,
తతో నారాయణం దేవం కలశే పూజయేత్సుధీః.

తా: తరువాత దిక్పాలకులను ప్రాగాది దిక్కులందు ప్రతిష్ఠించి పూజింపవలెను. పిదప సత్యనారాయణమూర్తిని కలశము మీఁద పూజింప వలయును.

శ్లో॥ చాతుర్వర్ణ్యైః వ్రతం కార్యం స్త్రీభిర్వాపి మునీశ్వరః,
పౌరాణికైర్వైదికైశ్చ మంత్రై ర్బ్రాహ్మణసత్తమః

కల్పోక్తవిధినా కుర్యాత్సత్య దేవస్య పూజనం,
పౌరాణికై రేవ మంత్రై కుర్యాత్పూజాం ద్విజేతరః.

తా: నాలుగు వర్ణములవారును పురుషులే కాక స్త్రీలు గూడ నీ వ్రతము చేయవచ్చును. బ్రాహ్మణులు పౌరాణికముగను, వైదికముగను పూజింప వలెను ద్విజేతరులు పౌరాణికముగనే పూజింపవలయును.

శ్లో॥ యస్మి న్తస్మిన్దినే మర్త్యో భక్తిశ్రద్ధాసమన్వితః,
సత్యనారాయణం దేవం యజేచ్చైవం నిశాముఖే.

తా: తుదకు ఏ దినమందైనను సాయంకాలమున మనుష్యులు భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతము చేయవచ్చును.

శ్లో॥ బ్రాహ్మణై ర్బాంధవైశ్చైవ సహితో ధర్మతత్పరః,
నైవేద్యం భక్తితో దద్యాత్సపాదం భక్ష్యముత్తమమ్,
రంభాఫలం ఘృతం క్షీరం గోధూమస్యచ చూర్ణకం,
అభావే శాలిచూర్ణం వా శర్కరాం చ గుడం తథా,
సపాదం సర్వభక్ష్యాణి చైకీకృత్య నివేదయేత్.

తా: ఈ వ్రతమును చేయువారు బ్రాహ్మణులను, బంధువులను పిలిచికొని వచ్చి చేయవలెను. అరటిపండ్లు, ఆవునేయి, ఆవుపాలు, గోధుమనూక, అది లేనిచో బియ్యపునూక, శర్కర, లేకున్న బెల్లము - ఇవి సపాదముగా అనఁగా శేరుఁ బావు - ఇట్లు చేర్చి ప్రసాదము సిద్ధము చేసి స్వామికి నివేదన చేయ వలయును.

శ్లో॥ విప్రేభ్యో దక్షిణాం దద్యాత్కథాం శ్రుత్వాజనైస్సహ,
తతశ్చ బంధుభి స్సార్థం విప్రాన్ సప్రీతి భోజయేత్.
ప్రసాదం భక్షయేద్భక్త్యా నృత్యగీతాదికం చరేత్,
తతశ్చ స్వగృహం గచ్ఛేత్సత్యనారాయణం స్మరన్.
ఏవంకృతే మనుష్యాణాం వాంఛాసిద్ధి ర్భవేద్ధ్రువం,
విశేషతః కలియుగే లఘూపాయో హి భూతలే.

తా: నైవేద్యము జరిగించిన తరువాత బ్రాహ్మణులకు దక్షిణ లిచ్చి కథ నాలించి, బంధువులతోడను బ్రాహ్మణుల తోడను భుజింపవలెను. శ్రీ సత్యనారాయణ స్వామికి ప్రీతిగా నృత్యగీతాదికమున్ను జరిగింపవలెను. ఇది కలియుగమున భూలోకమున వాంఛాసిద్ధి కలిగించుటకు చాల సులభమైన మార్గము.

## ద్వితీయోఽధ్యాయః

సూత ఉవాచ:

శ్లో॥ అథాన్యత్సంప్రవక్ష్యామి కృతం యేన పురా ద్విజ,
కశ్చిత్కాశీపురే రమ్యే ఆసీ ద్విప్రోఽతి నిర్ధనః.



క్షుత్తృడ్భ్యాం వ్యాకులోభూత్వానిత్యం బభ్రామభూతలే,

తా: ఓ మహామునులారా! తొల్లి యీ వ్రతము చేసిన వానికథ చెప్పెద వినుఁడు. కాశీనగరమున నొక బ్రాహ్మణుఁడుండెడివాఁడు. అతఁ డతినిర్ధనుఁ డగుట వలన క్షుత్తు వలన పీడింపఁబడుచు దేశమంతయు సంచరించు చుండెను.

శ్లో॥ దుఃఖితం బ్రాహ్మణం దృష్ట్వాభగవాన్ బ్రాహ్మణప్రియః
వృద్ధబ్రాహ్మణరూప స్తం పప్రచ్ఛ ద్విజమాదరాత్,
కిమర్థం భ్రమసే విప్ర మహీం నిత్యం సుదుఃఖితః,
తత్సర్వం శ్రోతు మిచ్ఛామి కథ్యతాం ద్విజస త్తమ.

తా: శ్రీహరి ఆ బ్రాహ్మణుని దుఃఖము నెఱింగి వృద్ధ బ్రాహ్మణ వేషధారియై అతనిని కలిసికొని "ఓ బ్రాహ్మణుఁడా! నీవు వేదవిదుఁడవై యుండియు ఇట్లు దుఃఖించుచు తిరుగుచుంటి వేల? ఇదంతయు చెప్పుము" అని యడిగెను.

బ్రాహ్మణ ఉవాచ:

శ్లో॥ బ్రాహ్మణోఽతిదరిద్రోఽహం భిక్షార్థం వైభ్ర మేమహీం,
ఉపాయం యది జానాసి కృపయా కథయ ప్రభో.

తా: "ఓ ప్రభూః నేను అతి దరిద్రుఁడను. భిక్షకై తిరుగుచున్నాను. ఎంత కష్టపడినను పొట్టపోసికొనుట సాధ్యము కాకున్నది. ఇందుల కేమైన నుపాయము చెప్పుము." అని ఆ బ్రాహ్మణుఁ డడిగెను.

వృద్ధబ్రాహ్మణ ఉవాచ:

శ్లో॥ సత్యనారాయణో విష్ణు ర్వాంఛితార్థ ఫలప్రదః,
తస్య త్వం పూజనం విప్ర కురుష్వ వ్రతము త్తమమ్,
యత్కృత్వా సర్వదుఃఖేభ్యో ముక్తో భవతి మానవః.

తా: ఓ బ్రాహ్మణుఁడా! శ్రీ సత్యనారాయణమూర్తి శ్రీహరి యొక్క వేఱొక యవతారము. దేవదేవుఁడు కోరినదెల్ల నొసంగును. కావున దేనివలన సర్వ దుఃఖములును తొలఁగిపోవునో ఆ సత్యనారాయణ వ్రతముచేసి సుఖింపుము.

శ్లో॥ విధానం చ వ్రతస్యాస్య విప్రాయాభాష్య యత్నతః,
సత్యనారాయణో వృద్ధస్తత్రై వాంతరధీయత.

తా: ఇట్లు చెప్పి యా వృద్ధబ్రాహ్మణుఁ డా వ్రతముకు చేయవలసిన విధానమును చెప్పి, అక్కడనే అంతర్హితుఁ డయ్యె.

శ్లో॥ తద్వ్రతం శ్వః కరిష్యామి యదుక్తం బ్రాహ్మణేన వై,
ఇతి సంచింత్య విప్రోఽసౌ రాత్రౌ నిద్రాం లబ్ధవాన్.
తతః ప్రాతస్సముత్థాయ సత్యనారాయణ వ్రతమ్,
కరిష్య ఇతి సంకల్ప్య భిక్షార్థ మగమద్ద్విజః.

తా: అంతట ఆ బీదబ్రాహ్మణుఁడు "వృద్ధబ్రాహ్మణుఁడు చెప్పిన సత్యనారాయణ వ్రతమును రేపు చేసెద" నని సంకల్పించుకొని ఆ రాత్రి ఉత్సాహము వలన నిద్దుర రాకపోఁగా ఎట్లో కాలము గడపి ప్రాతఃకాలము నందే లేచి కార్యములు నిర్వర్తించుకొని "నేడు సత్యనారాయణవ్రతము చేసెదను" అని మరల సంకల్పించుకొని భిక్షాటనమునకు బయలుదేరెను.

శ్లో॥ ఏతస్మి న్దివసే విప్రః ప్రచురం ద్రవ్యమా ప్తవాన్,
తేనైనబంధుభి స్సార్థం సత్యస్య వ్రతమాచరేత్.

తా: ఆరోజున అతనికి చాల ద్రవ్యము లభించినది. దానితో నాతఁడు బంధువులను, బ్రాహ్మణులను పిలిచికొని వచ్చి యథా విధిగా సత్యనారాయణ వ్రతము చేసెను.

శ్లో॥ సర్వదుఃఖవినిర్ముక్త స్సర్వసంపత్సమన్వితః,
బభూవ స ద్విజశ్రేష్ఠో వ్రతస్యాస్య ప్రభావతః.

తా: ఈ వ్రతము యొక్క ప్రభావమువలన ఆ బ్రాహ్మణుఁడు సర్వదుఃఖ ములను తొలఁగిపోఁగా సంపత్సమగ్రుఁడై చాల సంతోషము పొందెను.

శ్లో॥ తతః ప్రభృతికాలం చ మాసి మాసి వ్రతం కృతం,

తా: అది మొదలు ఆ బ్రాహ్మణుఁడు ప్రతి మాసమును ఈ వ్రతము చేసెను.

శ్లో॥ ఏవం నారాయణస్యేదం వ్రతం కృత్వా ద్విజోత్తమః,
సర్వపాపవినిర్ముక్తో దుర్లభం మోక్షమాప్తవాన్,

తా: ఇట్లు ఈ సత్యనారాయణ వ్రతమును చేయుట వలన ఆ బ్రాహ్మణుఁడు మహైశ్వర్యవంతుఁ డగుటయే గాక సకల పాపములనుండి విముక్తుఁడై అంతమున మోక్షము పొందెను.

శ్లో॥ వ్రతమేతద్యదా విప్రః పృథివ్యాం సంకరిష్యతి,
తదైవ సర్వదుఃఖం చ మనుజస్య వినశ్యతి.

తా: ఈ వ్రతము నే మనుష్యుఁ డెప్పుడు చేయునో అతఁడప్పుడే సర్వ దుఃఖముల నుండియు ముక్తుఁ డగును.

సూత ఉవాచః

శ్లో॥ ఏవం నారాయణే నోక్తం నారదాయ మహాత్మనే,
మయా తత్కథితం విప్రాః క(కి)మన్యత్కథయామి వః.

తా: శ్రీహరి నారదునకుఁ జెప్పిన యీ విషయమును నేను మీకు చెప్పినాను. ఇంకేమి చెప్పమందురు ? అని సూతుఁడు అడిగెను.

ఋషయ ఊచుః :

శ్లో॥ తస్మాద్విప్రాచ్ఛ్రుతం కేన పృథివ్యాం చరితం మునే,
తత్సర్వం శ్రోతుమిచ్ఛామ శ్రద్ధాస్మాకం ప్రజాయతే.



తా: ఓ సూతుఁడా! ఆ బ్రాహ్మణుని వలన విని యెవఁ డీ వ్రతమును చేసెనో అది యంతయు నెఱిఁగింపుమని ముని లడిగిరి.

సూత ఉవాచ:

శ్లో॥ శృణుధ్వం మునయస్స ర్వే వ్రతం కేన కృతం భువి,
ఏక దా స ద్విజవరో యథావిభవిస్త సరైః.
బంధుభిస్స్వజనైస్సార్థం వ్రతం కర్తు సముద్యతః.

తా: ఓ మునులారా! ఈ వ్రత మెవనిచే చేయఁబడినదో చెప్పెద వినుఁడు. ఒకప్పుడా బ్రాహ్మణుఁడు తన శక్తి ననుసరించి ఈ వ్రతము చేయుటకు పూనుకొనెను, బంధువులు స్వజనులు అందరును ఆనందముతో నుండిరి.

శ్లో॥ ఏతస్మిన్నంత రే కాలే కాష్ఠక్రేతా సమాగతః.
బహిః కాష్ఠాని సంస్థాప్య విప్రస్య గృహమాయాయౌ,

తా: అతఁ డట్లు వ్రతము చేయుచుండఁగా పుల్ల లమ్ముకొనువాఁ డేఁగు దెంచి పుల్లలు వీథిలోనుంచి, లోపలకు వచ్చి అంతయు చూచెను.

శ్లో॥ తృష్ణయా పీడితాత్మా చ దృష్ట్వా విప్రకృతం వ్రతమ్.
ప్రణిపత్య ద్విజం ప్రాహ కి మిదం క్రియతే త్వయా,
కృతే కిం ఫలమాప్నోతి విస్తరాద్వద మే ప్రభో.

తా: పుల్లలమ్ముకొను ఆ మనుష్యుఁడు మిగుల దప్పిక కలవాఁడయ్యు బ్రాహ్మణుఁడు చేయుచున్న దంతయు చూచి "ఓ మహాత్మా! మీరు చేయుచున్న వ్రతమేమి? ఇది చేసిన ఏమిఫలము వచ్చును? ఇదియంతయు వివరముగా నెఱిఁగింపుము" అని ప్రార్థించెను.

విప్ర ఉవాచ:

శ్లో॥ సత్యనారాయణ స్యేదం వ్రతం సర్వేప్సితప్రదం,
తస్య ప్రూజనే సర్వం ధనధాన్యాదికం మహత్.

తా: ఓయీ! ఇది సత్యనారాయణ వ్రతము. ఇది సకల వాంఛలను నెఱవేర్చును. ధనధాన్యసమృద్ధి కలిగించును.

శ్లో॥ తస్మాదేతద్వ్రతం జ్ఞాత్వా కాష్ఠక్రేతాతిహర్షితః,
పపౌ జలం ప్రసాదం చ భుక్త్వాస్వనగరం యయౌ.

తా: ఆ బ్రాహ్మణుఁ డట్లు చెప్పఁగా ఆ కాష్ఠక్రేత చాల నానందించి దాహము పుచ్చుకొని, ప్రసాదము గ్రహించి, భోజనము చేసి తన యింటికి వెడలి పోయెను.

శ్లో॥ సత్యనారాయణం దేవం మానసేనేత్య చింతయత్,
కాష్ఠవిక్రయతో గ్రామే ప్రాప్యతే చాద్య యద్ధనమ్.
తేనైవ సత్య దేవస్య కరిష్యే వ్రతము త్తమం.
ఇతి సంచింత్య మనసా కాష్ఠం కృత్వాతు మస్తకే.

తా: ఆ కాష్ఠక్రేత ఆ వ్రతము చేయఁ దలఁచినవాడై మరునాఁడు పుల్లల కావడి యెత్తుకొని "నేఁడు దీనివలన యెంత ధనమువచ్చునో అంతధనమును వెచ్చించి నేను సత్యనారాయణవ్రతము చేసెదను"అని సంకల్పించుకొని పురమునకు బయలుదేరెను.

శ్లో॥ జగామ నగ రే రమ్యే ధనినాం యత్ర సంస్థితిః,
తద్దినే కాష్ఠమూల్యం చ ద్విగుణం ప్రాప్తవానసౌ.
తతః ప్రపన్న హృదయస్సుపక్వం కదళీఫలం.
శర్కరాఘృతదుగ్ధం చ గోధూమస్య చ చూర్ణకమ్.
కృత్వైకత్ర సపాదం చ గృహీత్వా స్వగృహం యయౌ,

తా: నాఁ డా కాష్ఠక్రేత ధనవంతులున్న వీథికిఁ బోయి అమ్మగా పూర్వ దినములకంటె ఎక్కువ డబ్బు వచ్చెను. దానితో నాతఁడు చాల సంతోషించి అరఁటి పండ్లు, శర్కర, నేయి, పాలు, గోధుమనూక - ఇవి శేరుంబావు కొని యింటికి వెళ్లెను.

శ్లో॥ తతో బంధూస్సమాహూయ చకార విధినా వ్రతమ్.
తద్వ్రతస్య ప్రభావేన ధనపుత్రాన్వితోఽభవత్,
ఇహలోకే సుఖం భుక్త్వా చాంతే సత్యపురం యయౌ.

తా: తరువాత అతఁడు బంధువుల నాహ్వానించి విధి విధానముగ సత్యనారాయణ వ్రతము చేసెను. ఈ వ్రతము యొక్క ప్రభావము వలన అతఁడు ధనము, పుత్ర పుత్రికలు, సుఖము, ఆనందము పొంది బ్రతికి యున్నంతకాలము నానంద మనుభవించి, అంతమున సత్యపురమున కరిగెను.

## తృతీయోఽధ్యాయః

సూత ఉవాచ :

శ్లో॥ పునరగ్రే ప్రవక్ష్యామి శృణుధ్వం మునిసత్తమాః,
పురా చోల్కాముఖోనామ నృపశ్చాసీ న్మహీపతిః.
జితేంద్రియ స్సత్యవాదీ గచ్ఛన్ దేవాలయం ప్రతి,
దినేది నే ధనం దత్వా ద్విజాన్సంతోషయే త్సుధీః.

తా: ఓ మునీశ్వరులారా! మరల మరియొక కథ చెప్పెద నాలింపుఁడు. పూర్వము ఉల్కాముఖుఁడను నొక రాజు కలఁడు. అతఁడు జితేంద్రియుఁడు. సత్యవాది. అతఁడు దినదినమును దేవాలయమున కరుగుచు బ్రాహ్మణులకు విశేషధనమిచ్చి సంతోషపఱచుచుండును.

శ్లో॥ భార్యా తస్య ప్రముగ్ధా చ సరోజవదనా సతీ
భద్రశీలా నదీతీరే సత్యస్య వ్రతమాచరేత్.

తా: అతని భార్య చాలఅందకత్తె. మరిన్ని మిగుల ఉత్తమురాలు. ఆ దంపతు లొకనాఁడు భద్రశీలా నదీతీరమున సత్యనారాయణ వ్రతము గావించిరి.



శ్లో॥ ఏతస్మిన్నంత రే తత్ర సాధురేక స్సమాగతః,
వాణిజ్యార్థం బహుధనై రనేకైః పరిపూరితామ్.
నావం సంస్థాప్య తత్తీరే జగామ నృపతిం ప్రతి,
దృష్ట్వాచ వ్రతినం భూపం పప్రచ్ఛ వినయాన్వితః.

తా: ఆ రాజిట్లు వ్రతము చేయుచుండఁగా సాధువను నొక వైశ్యుఁడు అనంత ధనములతో పడవ నింపుకొని వర్తకము నిమిత్తము ఆ మార్గమున నెక్కడకోపోవుచు రాజు వ్రతముచేయుచుండుట చూచి, పడవ ఒడ్డునకుచేర్పించి, సమీపమునకరిగి ఇట్లు అడిగెను.

సాధు రవాచ :

శ్లో॥ కిమిదం కురుషే రాజన్ భక్తియుక్తేన చేతసా,
ప్రకాశం కురు తత్సర్వం శ్రోతుమిచ్ఛామి సాంప్రతమ్.

తా: ఓ రాజేంద్రా! నీ విప్పడు చేయుచున్న వ్రతమేమో సాంగముగా, విధి విధాన సహితముగా నా కెఱిఁగింపుము. ఇది యంతయు వినవలతును.

రాజా ఉవాచ :

శ్లో॥ పూజనం క్రియతే సాధో విష్ణో రతుల తేజసః,
వ్రతం చ స్వజనైస్సార్థం పుత్రాదిప్రాప్తికామ్యయా.

తా: వర్తకుఁడిట్లడుగఁగా రాజు "ఓయీ! పుత్రులు లభించుటకే మేము శ్రీ సత్యనారాయణ వ్రతము చేయుచున్నాము" అని విధానము గూడ చెప్పెను.

శ్లో॥ భూపస్య వచనం శ్రుత్వా సాధుః ప్రోవాచ సాదరం,
మమాపి సన్తతిర్నాస్తి హ్యేతస్మాజ్జాయతే ధ్రువమ్.

తా: వర్తకుండు రాజు చెప్పినది విని "ఓ రాజేంద్రా! నాకును సంతతి లేదు; గావున నేనును ఈ వ్రతముచేసి సంతానసౌఖ్యము నందెదను" అని పలికెను.

శ్లో॥ తతో నివృత్య వాణిజ్యాత్సానందో గృహమాయయౌ,
భార్యాయై కథితం సర్వం వ్రతం స న్తతిదాయకమ్.
తదా వ్రతం కరిష్యామి యదా మే స న్తతిర్భవేత్,
ఇతి లీలావతీం ప్రహ పత్నీం సాధు స్సుసత్తమః.

తా: అంతట ఆ వర్తకుఁడు వర్తకము పూర్తిచేసికొని, మరలి స్వనగరము చేరి, వ్రతము సంగతి లీలావతి యను తన భార్య కెఱిఁగించి ఆమె వినుచుండ "నాకు సంతానము కలిగిన వెంటనే యీ వ్రతము చేసెద" నని ప్రతిజ్ఞ చేసెను.

శ్లో॥ ఏకస్మి న్దివసే తస్య భార్యా లీలావతీ సతీ,
భర్తృ యుక్తానంద చిత్తాభవద్ధర్మపరాయణా.
గర్భిణీ సా భవ త్తస్య భార్యా సత్య ప్రసాదతః,
దశమే మాసి నైతస్యాః కన్యారత్నమజాయత.

తా: ఒకానొక దినమున లీలావతి ధర్మపరాయణ యగుచు భర్తతో సుఖించి గర్భవతియై నవమాసములు మోసి పదవ మాసమున ఒక కొమార్తెను కనెను.

శ్లో॥ దినేదినే నా వవృధే శుక్లపక్షే యథాశశీ,
నామ్నా కళావతీ చేతి తన్నామకరణం కృతమ్.

తా: ఆ దంపతులా బాలికకు కళావతి యని పేరు పెట్టిరి. ఆమె శుక్ల పక్షచంద్రరేఖవలె దిన దిన ప్రవర్ధమాన యగుచుండెను.

శ్లో॥ తతో లీలావతీ ప్రాహ స్వామినం మధురం వచః,
న కరోషి కిమర్థం వై పురా సంకల్పితం వ్రతమ్.

తా: అప్పుడు లీలావతి భర్తను చూచి " మనకు సంతానము కలిగినచో సత్యనారాయణ వ్రతము చేసెద"నని ప్రతిజ్ఞ చేసితివి. మనకు ఆ ఫలము లభించినది ఇంకను వ్రతమేలచేయవు?" అని మృదుమధురముగా నడిగెను.

శ్లో॥ వివాహసమయే తస్యాః కరిష్యామి వ్రతం ప్రియే,
ఇతిభార్యాం సమాశ్వాస్య జగామ నగరం ప్రతి.

తా: అందు కాత(డు "ప్రియా! అమ్మాయి వివాహకాలమున వ్రతము చేసెద"నని ఆమె నూరడించి, వాణిజ్యమునకై పట్టణమునకు వెడలెను.

శ్లో॥ తతః కలావతీ కన్యా వవృధే పితృవేశ్మని,
దృష్ట్వా కన్యాం తతస్సాధుః నగరే సఖిభిస్సహ,
మంత్రయిత్వా ద్రుతం దూతం ప్రేషయామాస ధర్మవిత్,
వివాహార్థం చ కన్యాయాః వరం శ్రేష్ఠం విచారయ.

తా: పిదప కళావతి పెరు(గుచుండగా సాధువు చూచి ఒక దూతను పిలిచి నీవు త్వరగా పోయి అమ్మాయికి తగిన వరుని వెదకికొనిరమ్ము." అని పంపెను.

శ్లో॥ తేనాజ్ఞప్తశ్చ దూతోఽసౌ కాంచనం నగరం యయౌ,
తస్మాదేకం వణిక్పుత్రం సమాదాయ గతో హిసః.
దృష్ట్వా తం సుందరం బాలం వణిక్పుత్రం గుణాన్వితం,
దత్తస్సాధుః కుమారీం తాం కన్యాం విధివిధానతః.

తా: సాధువు అట్లాజ్ఞాపింప(గా, ఆ దూత కాంచననగరమున కరిగి యోగ్యు(డగు నొక వణిక్పుత్రుని నిశ్చయించుకొని తీసికొని వచ్చెను. సాధువు అన్ని విధములను అర్హు(డైయున్న సుందరు(డగు ఆ వణిక్పుత్రునకు కళావతి నిచ్చి దేవేంద్రవైభవముతో వివాహము కావించెను.

శ్లో॥ తతోఽభాగ్యవశాత్తేన విస్మృతం వ్రతము త్తమం,
వివాహసమయే తస్యా స్తేన రుష్టోఽభవత్ప్రభుః.

తా: ఈ యానందకోలాహలమున అభాగ్యవశమున సాధువు వ్రతము మాట మరచిపోయెను. అందుకు శ్రీసత్యనారాయణస్వామి చాల కోపించెను.



శ్లో॥ తతఃకాలేన నియతో నిజకర్మ విశారదః,
వాణిజ్యార్థం గతశ్శీఘ్రం జామాతృసహితో వణిక్.
రత్నసానుపురే రమ్యే స్థిత్వా సింధుసమీపతః,
వాణిజ్యమకరోత్సాధు ర్జామాత్రా శ్రీమతా సహ.

తా: అంతట వాణిజ్యనిపుణు(డగు ఆసాధువు కొంతకాలము అల్లునితో( గూడ వర్తకము నిమిత్తము బయలుదేరి సముద్రతీరమునగల రత్నసానుపురమున వర్తకము చేసెను.

శ్లో॥ తౌ గతౌ నగరం రమ్యం చంద్రకేతోర్నృపస్య చ,
ఏతస్మిన్నంతరే కాలే సత్యనారాయణః ప్రభుః.
భ్రష్ట ప్రతిజ్ఞ మాలోక్య శాపం తస్మై ప్రదత్తవాన్,

తా: వారిరువురును పిదప చంద్రకేతు మహారాజు నగరమున కరిగిరి. సాధువు భ్రష్టప్రతిజ్ఞు(డగుట చూచి శ్రీ సత్యనారాయణ స్వామి కోపించి అతనిని శపించెను.

శ్లో॥ దారుణం కఠినం చాస్య మహద్దుఃఖం భవిష్యతి.
ఏతస్మిన్దివసే రాజ్ఞోధనమాదాయ తస్కరః.
తత్రైవ చాగతశ్చౌర్యా ద్వణిజౌ యత్ర సంస్థితౌ.

"దారుణమును కఠినమునగు దుఃఖము కలుగు(గాక" అని శపించెను.

తా: వీనికి "దారుణమును కఠినమునగు దుఃఖము కలుగు(గాక" అని శపించెను. ఈ నా(డు రాత్రి దొంగలు రాజుగారి బొక్కసమున(బడి కొంత ధనము దో(చుకొని ఈ వర్తకులున్న చోటికి వచ్చిరి.

శ్లో॥ తత్పశ్చాద్ధావకాన్దూతాన్ దృష్ట్వా భీతేన చేతసా,
ధనం సంస్థాప్య తత్రైవ సతు శీఘ్రమలక్షితః.

తా: రాజభటులు ఈ సంగతి యెఱింగి వెంట పరువెత్తుకొనిరా(గా, దొంగ యా ధని నావర్తకులచెంత పడవైచి మాయమైపోయెను.

శ్లో॥ తతో దూతాస్సమాయతాః యత్రాస్తే సజ్జనోవణిక్,
దృష్ట్వా నృపధనం తత్ర బద్ధ్వా నీతౌ వణిక్సుతౌ.

తా: అంతట రాజభటులు వచ్చి ధన మక్కడ నుండుట వలన ఆ వర్తకులే దొంగలని తలచి, వారిని కట్టి రాజసభకు కొనిపోయిరి.

శ్లో॥ హర్షేణ ధావమానాశ్చ ఊచుర్నృపసమీపతః
తస్కరౌ ద్వౌ సమానీతౌ విలోక్యాజ్ఞాపయ ప్రభో.
రాజ్ఞాజ్ఞప్తాస్తతశ్శీఘ్రం దృఢం బద్ధ్వాతు తావుభౌ,
స్థాపితౌ చ మహాదుర్గే కారాగారేఽవిచారతః.

తా: దూతలు రాజును జూచి "ప్రభూ! ధనముతో( గూడ చోరులను కొనివచ్చితిమి. విచారణ గావించి తగునట్లు శిక్షింపుము" అని విన్నవింప(గా రాజు విచారణ చేయకయే "వీరిని కారాగారమున బంధింపు(డు" అని చెప్పెను. భటులట్లే చేసిరి.

శ్లో॥ మాయయా సత్యదేవస్య న శ్రుతం కైస్తయోర్వచః,
తత స్తయోర్ధనం రాజ్ఞాగృహీతం చంద్రకేతునా.
తచ్ఛాపాచ్చ తయోర్గేహే భార్యా చైవాతిదుఃఖితా,
చోరేణాపహృతం సర్వం గృహే యచ్చస్థితం ధనమ్.

తా: శ్రీ సత్యనారాయణ స్వామి యొక్క మాయవలన వారెన్ని విధముల ప్రార్థించినను వారి మాట లెవరికిని వినిపింపవయ్యె. పైఁగా ఆ చంద్రకేతు మహారాజ వారి ధనమంతయు తన బొక్కసమున చేర్పించుకొనెను. ఆ శాపము వలననే సాధువు యొక్క భార్యయు, కొమార్తెయు దుఃఖములకు పాల్పడిరి. ఇంట నున్న సకల విధద్రవ్యమును చోరులపహరించుకొని పోయిరి.

శ్లో॥ ఆధివ్యాధిసమాయుక్తా క్షుత్పిపాసాతిదుఃఖితా,
అన్న చింతాపరా భూత్వా బభ్రామ చ గృహే గృహే.

తా: లీలావతికి రోగములు వచ్చెను. మనో వ్యథలు పెరిఁగిపోయెను. పైఁగా తినుటకు తిండియైన లేకపోవుటవలన ఇంటికిని తిరిగి భిక్షమెత్తుకొనసాగెను.

శ్లో॥ కళావతీతి కన్యాపి బభ్రామ ప్రతివాసరం,
ఏకస్మిన్దివసే యాతా క్షుధార్తా ద్విజమందిరమ్.

తా: కళావతియు ఇట్లే అన్నము నిమిత్తము తిరుగసాగెను. ఆమె యొకనాడఁడు ఆఁకొని ఒక బ్రాహ్మణుని యింటికి వెళ్లెను.

శ్లో॥ గతాపశ్యద్వ్రతం తత్ర సత్యనారాయణస్య చ.
ఉపవిశ్య కథాం శ్రుత్వా దేవం ప్రార్థితవత్యపి.

తా: అక్కడ సత్యనారాయణ వ్రతము జరుగుచుండ కళావతి పూర్తియగు నంత వరకు నుండి చూచి, కథ విని స్వామిని ప్రార్థించెను.

శ్లో॥ ప్రసాదభక్షణం కృత్వా యయౌ రాత్రిం గృహంప్రతి,
మాతా కళావతీం కన్యాం కథయామాస ప్రేమతః.

తా: ఆమె ప్రసాదమును గూడ స్వీకరించి రాత్రి యింటికి వెళ్లఁగా తల్లి ప్రేమతో చేరఁబిలిచి యిట్లడిగెను.

శ్లో॥ పుత్రీ రాత్రౌస్థితా కుత్ర కిం తే మనసి వర్తతే,
కన్యా కళావతీ ప్రాహ మాతరం ప్రతి సత్వరమ్.
ద్విజాలయే వ్రతం మాతః దృష్టం వాంఛితసిద్ధిదం,
తచ్ఛ్రుత్వా కన్యకావాక్యం వ్రతం కర్తుం సముద్యతా.

తా: "అమ్మాయీ! రాత్రి యగువరకు నీ వెక్కడ నుంటివి? నీ మనస్సున నేమి కోరిక యున్నది?" అని తల్లి యడుగ కళావతి వెంటనే "అమ్మా! బ్రాహ్మణ గృహమున సత్యనారాయణ వ్రతము జరుగుచుండఁగా చూచి, కథ విని ప్రసాదముఁ గైకొని



వచ్చితి" నని చెప్పెను. లీలావతి అది విని వ్రతము చేయవలయు నని సంకల్పించుకొనియెను.

శ్లో॥ సా ముదా తు వణిగ్భార్యా సత్యనారాయణస్య వై,
వ్రతం చక్రే తదా సాధ్వీ బంధుభి స్స్వజనైస్సహ.
భర్తృజామాతరౌ క్షిప్రమాగచ్ఛేతాం స్వమాశ్రమం,
అపరాధం చ మే భర్తుర్జామాతుః క్షంతుమర్హసి.

తా: వణిక్పత్ని యగు లీలావతి బంధువులతోడను, స్వజనులతోడను కూడుకొన్నదై భక్తితో సత్యనారాయణ వ్రతము చేసి "ప్రభు! మా అందరి అపరాధములను క్షమించి నా భర్తయు, నా అల్లుడును సుఖముతోడను; సంతోషముతోడను శీఘ్రముగా ఇంటికి వచ్చునట్లు చేయుము" అని ప్రార్థించెను.

శ్లో॥ వ్రతేనానేన సంతుష్టో సత్యనారాయణః ప్రభుః,
దర్శయామాస స్వప్నం హి చంద్రకేతోర్నృపస్య చ.
బంధితౌ మోచయ ప్రాతర్వణిజౌ నృపసత్తమ,
దేయం ధనం చ తత్సర్వం గృహీతం యత్త్వయాధునా.
నో చేత్త్వాం నాశయిష్యామి సరాజ్యధనపుత్రకం,
ఏవమాభాష్య రాజానం ధ్యానగమ్యో భవత్ప్రభుః.

తా: లీలావతి చేసిన యా వ్రతమ వలన స్వామి సంతుష్టుఁడై, ఆ రాత్రియందే చంద్రకేతువునకు స్వప్నమున సాక్షాత్కరించి "నీ విదివరలో కారాగృహమున బంధించి యున్న వర్తకుల నిద్దరను ప్రాతఃకాలమునందే విడిచిపెట్టుము. వారి ధనము గూడ అంతయు వర్తకుల నిచ్చివేయుము. అట్లు చేయవేని రాజ్యముతోడను, పుత్రులతోడను, సకలైశ్వర్యములతోడను నిన్ను నాశనము చేసెద"నని చెప్పి అంతర్హితుఁడయ్యెను.

శ్లో॥ తతః ప్రభాతసమయే రాజా చ స్వజనైస్సహ,
ఉపవిశ్య సభామధ్యే ప్రాహ స్వప్నం జనం ప్రతి,
బద్ధౌ మహాజనౌ శీఘ్రం మోచయధ్వం వణిక్సుతౌ,
ఇతి రాజ్ఞో వచశ్శ్రుత్వా మోచయిత్వా మహాజనౌ.
సమానీయ నృపస్యాగ్రే ప్రాహుస్తే వినయాన్వితాః.
ఆనీతౌ ద్వౌ వణిక్పుత్రౌ ముక్తౌనిగళబంధనాత్.

తా: అంతట ప్రభాతము కాఁగానే రాజు సభకు వచ్చి రాత్రి వచ్చిన కల యంతయు సభాసదులకు విప్పిచెప్పి 'ఆ వర్తకులను వెంటనే విడిచిపెట్టుఁడు.'అని భటుల కాజ్ఞాపించెను. అంత నా భటులును వారిని బైటికి తెచ్చి రాజసభకుఁ గొనిపోయి "వీరే ఆ వణిక్పుత్రులు. ఆనతీయవలయును" అని రాజునకు విన్నవించిరి.

శ్లో॥ తతో మహాజనౌ సత్వా చంద్రకేతుం నృపోత్తమం,
స్మరంతౌ పూర్వవృత్తాంత నోచతు ర్భయవిహ్వలాః.

తా: పిదప మహాజనులగు ఆ వర్తకులు రాజునకు నమస్కరించిరి. గాని పూ వృత్తాంతమును స్మరించుకొనుచు భయవిహ్వలులై ఏమియు పలుకకుండ నూరకుండి

శ్లో॥ రాజా వణిక్సుతౌ వీక్ష్య వచః ప్రోవాచ సాదరం,
దైవాత్ప్రాప్తం మహద్దుఃఖమిదానీం నాస్తివై భయమ్.
తదా నిగళసంత్యాగం క్షౌరకర్మాద్యకారయత్,
వస్త్రాద్యలంకృతిం దత్వా పరితోష్య నృపశ్చ తౌ.

తా: అప్పుడు రాజు వారిని చూచి "దైవప్రాతికూల్యము వలన మీక మహాదుఃఖము తటస్థించినది. అయితే మీ కిఁక భయము లేదు." అని చెప్పి రాజ వారికి సంకెలలు తీయించి క్షురకర్మాదికము నెరవేర్పించి విలువగల వస్త్రముల అలంకారములు నిచ్చి సంతోషపఱచెను.

శ్లో॥ పురస్కృత్య వణిక్పుత్రౌ వచసా తోషయద్భృశం,
పురానీతం తు యద్ద్రవ్యం ద్విగుణీకృత్య దత్తవాన్.

తా: మరియు రాజు వారిని చాల గౌరవించి కొనియాడి, తాను స్వాధీనము చేసికొనిన దానికి రెట్టింపు ధనమిచ్చి ఆనందపఱచెను.

శ్లో॥ ప్రోవాచ తౌ తతో రాజా గచ్ఛ సాధో నిజాశ్రమం,
రాజానం ప్రణిపత్యాహ గంతవ్యం త్వత్ప్రసాదతః.

తా: మరియు చంద్రకేతుమహారాజు వారిని ఆదరముతో "ఇఁక సుఖముగా మీ యింటికి దయచేయుఁడు" అని పలికెను. వర్తకులు రాజునకు నమస్కారము చేసి కొనియాడి వెడలిపోయిరి.

## చతుర్థోఽధ్యాయః

సూత ఉవాచ :

శ్లో॥ యాత్రాం కృత్వా తతస్సాధుర్మంగళాచారపూర్వకం,
బ్రాహ్మణేభ్యో ధనం దత్వా యయౌ స్వనగరం ప్రతి.

తా: తరువాత సాధువు తీర్థయాత్రలు చేసి బ్రాహ్మణులకు ధనమిచ్చి స్వనగరమునకు బయలువెడలెను.

శ్లో॥ కియద్దూరం గతే చాబ్దౌ సత్యనారాయణ ప్రభుః,
జిజ్ఞాసాం కృతవాన్ సాధో నౌకాయామస్తి కిం తవ.

తా: వారు సముద్రమున కొంతదూరము పోయిన తర్వాత శ్రీ సత్యనారాయణ స్వామి సన్న్యాసిరూపముతో వచ్చి "ఓవర్తకుఁడా! పడవయందున్న సామాను ఏమి?" అని యడిగెను.



శ్లో॥ తతో మహాజనౌ మత్తౌ హేలయా చ ప్రహస్య వై,
కథం పృచ్ఛసి భో దండిన్ ముద్రాం నేతుం కిమిచ్ఛసి.
లతాపత్రాదికం చైవ వర్తతే తరణౌ మమ,
ఇత్యుక్తం వచనం శ్రుత్వా సత్యం భవతు తే వచః.

తా: అది విని ఆ వర్తకులు మదించియున్నారు గావున వేళాకోళముగ నవ్వుచు "ఓ సన్న్యాసి! పడవలో నేమున్నదో నీ కెందుకు ? మా ధనము హరించుటకు ఆలోచించుచున్నావా యేమి ? ఇందు ఆకు లలములు తప్ప మఱేమియు లేదు" అని చెప్పిరి. ఆ సన్న్యాసి యది విని "అట్లే యగుగాక" అని చెప్పెను.

శ్లో॥ ఏవముక్త్వా గతశ్శీఘ్రం దండీ తస్య సమీపతః,
కియద్దూరం తతో గత్వా స్థితస్సింధుసమీపతః.
గతే దండిని సాధుశ్చ కృతనిత్యక్రియ స్తదా,
ఉత్థితాం తరుణిం దృష్ట్వా విస్మయం పరమం యయౌ.

తా: ఇట్లు చెప్పి సన్న్యాసి అక్కడి నుండి వెడలిపోయి కొంచెము దూరమున నిలిచెను. తరువాత సాధువు నిత్యకృత్యములను జేసికొని పడవ తేలిపోయి యుండుట చూచి తెల్లపోయెను.

శ్లో॥ దృష్ట్వా లతాదికం చైవ మూర్ఛితో న్యపతద్భువి,
లబ్ధసంజ్ఞో వణిక్పుత్ర స్తతశ్శోకాన్వితోఽభవత్.

తా: మరియు నతఁడు తన పడవలో రూపాయసంచులకు బదులు ఆకులలములే యుండుట చూచి మూర్ఛిల్లి కొంతసేపటికి లబ్ధసంజ్ఞుఁడై దారుణముగ విలపింపసాగెను.

శ్లో॥ తదాతు దుహితుః కాంతో వచనం చేదమబ్రవీత్,
కిమర్థం క్రియతే శోకశ్శాపో దత్తశ్చ దండినా.
శక్యతే తేన సర్వం హి కర్తుం చాత్ర న సంశయః,
అత స్తం శరణం యామో వాంఛితార్థో భవిష్యతి.

తా: అపుడు అల్లుఁడు "ఏల యేడ్చెదవు ? సన్న్యాసి శపించెను; కావున నిట్లయినది. ఇప్పుడేమి చేయుటకైన అతనికే శక్తి కలదు; కావున ఆతనిని శరణుపొందుదము గాకుఁడు. అట్లయిన మన ధనము మరల మనకు లభించును" అని చెప్పెను.

శ్లో॥ జామాతుర్వచనం శ్రుత్వా తత్సకాశం గతో వణిక్,
దృష్ట్వా చ దండినం భక్త్యా నత్వా ప్రోవాచ సాదరమ్.
క్షమస్వ చాపరాధం మే యదుక్తం తవ సన్నిధౌ,
ఏవం పునఃపునర్నత్వా మహాశోకాకులోఽభవత్.

తా: అంతట సాధువు అల్లుని మాట విని ఆ సన్న్యాసిచెంత కరిగి మరల మరల సాష్టాంగవందనము గావించి "మహాత్మా! అవివేకినై నేను మిమ్ము పరిహసించితిని. నా అపరాధమును క్షమించి నన్ను రక్షింపుము." అని దీనాతిదీనముగ ప్రార్థించెను.

శ్లో॥ ప్రోవాచ వచనం దండీ విలపంతం విలోక్య చ,
మారోదీశ్శృణు మద్వాక్యం మమ పూజా బహిర్ముఖః.
మమాజ్ఞయైన దుర్బుద్ధే లబ్ధం దుఃఖం ముహుర్ముహుః,

తా: అప్పుడా సన్యాసి 'ఏడువకు'మని వారించి "నీవు నా పూజ చేయుదునని మాట తప్పుట వలన నీ కట్టి బాధలు కలిగిన"వని చెప్పెను.

సాధు రువాచ:

తచ్ఛ్రుత్వా భగవద్వాక్యం స్తుతిం క ర్తుంసముద్యత
త్వన్మాయయో మోహితాస్సర్వే బ్రహ్మాద్యా స్త్రిదివౌకసః,
న జానంతి గుణాన్రూపం తవాశ్చర్యమిదం ప్రభో.
మూఢోఽహంత్వాం కథంజానేమోహితస్తవమాయయా,
ప్రసీద పూజయిష్యామి యథావిభవని స్తరమ్.
పురా విత్తం చ యత్సర్వ మనుగృహ్ణీష్వ తత్ప్రభో,
పాహి మాం పుండరీకాక్ష త్వామద్య శరణాగతమ్.
శ్రుత్వా భక్తియుతం వాక్యం పరితుష్టోట జనార్దనః.
వరంచ వాంఛితం దత్వా తత్రైవాంతర ధీయత.

తా: శ్రీ సత్యనారాయణస్వామి యిట్లు చెప్పఁగా సాధువు "ప్రభూ! ప్రపంచమంతయు నీ మాయవలన ముగ్ధమైయున్నది. బ్రహ్మాది దేవతలు గూడ నిన్ను గ్రహింపఁజాల రన సహజముగ మూఢుఁడను; పైని నీ మాయవలన ముగ్ధుఁడను అగునే నెంతటివాఁడను ? ప్రభూ! ఇఁక నిన్ను పూజించెదను. నాయెడల ప్రసన్నుఁడవు కమ్ము. నా ధనమంతయు నొసంగి నన్ను రక్షింపుము" అని ప్రార్థించెను. అందుకానందించి స్వామి వర్తకుఁడు కోరినదంతయు నిచ్చి అక్కడనే అంతర్హితుఁడయ్యెను.

శ్లో॥ తతో నావం సమారుహ్య దృష్ట్వా విత్తప్రపూరితాం,
కృపయా సత్య దేవస్య సఫలం వాంఛితం మమ.
ఇత్యుక్త్వా స్వజనైస్సార్థం పూజాం కృత్వా యథావిధి,
హర్షేణ చాభవత్పూర్ణ స్సత్యదేవ ప్రసాదతః.

తా: పిదప సాధువు నావ యెక్కి చూడఁగా ధనము యథాపూర్వముగ ఎక్కడిదక్కడ నుండెను. అపు డాతఁడు "స్వామి కరుణవలన నా కోరిక సఫలమైన"దని సత్యదేవుని పూజించి, సంతసించి స్వదేశమునకు బయలుదేరెను.

శ్లో॥ సాధుర్జామాతరం ప్రాహ పశ్య రత్న పురీం మమ,
దూతం చ ప్రేషయామాస నిజవి త్తస్య రక్షకమ్.

తా: తరువాత సాధువు "అల్లుఁడా! అదే మన రత్నపురియని చూపి, తమ సంగతి భార్యాపుత్రికలకు తెలిపి రమ్మని దూతను పంపెను.



శ్లో॥ దూతోఽసౌ నగరం గత్వా సాధుభార్యాం విలోక్య చ,
ప్రోవాచాత్మహితం వాక్యం నత్వా బద్ధాంజలి స్తదా.
నికటే నగరస్యైవ జామాత్రా సహితో వణిక్,
ఆగతో బంధువర్గైశ్చ స్వజనైర్బహుభిర్యుతః.

తా: ఆదూత నగరమునకరిగి లీలావతినిచూచి మ్రొక్కి "అమ్మా! యజమానులుఅల్లుడుగారి తోడను స్వజనులతోడను వచ్చినారు. పడవ యిప్పడే రేవుచేరినది" అని చెప్పెను.

శ్లో॥ శ్రుత్వా దూత ముఖాద్వాక్యం మహాహర్ష వతీ సతీ,
సత్యపూజాం తతః కృత్వా ప్రోవాచ తనుజాం ప్రతి.
వ్రజామి శీఘ్రమాగచ్ఛ సాధుసందర్శనాయ చ,
ఇతి మాతృవచశ్శ్రుత్వా వ్రతం కృత్వా సమాప్య చ.
ప్రసాదం తు పరిత్యజ్య గతా సాపి పతిం ప్రతి,

తా: లీలావతి దూతమాట విని చాల సంతోషించి "సత్యనారాయణ వ్రతము ముగించి రమ్ము. త్వరగా పోదము" అని కొమార్తెను తొందరపెట్టి బయలుదేరెను. వారిరువురును గూడ పూజపూర్తిగనే చేసిరి; గాని యీ తొందరలో ప్రసాదముపుచ్చుకొనుట మరచిపోయిరి.

శ్లో॥ తేన రుష్టస్సత్యదేవో భర్తారం తరణీం తదా.
సంహృత్య చ ధనైస్సార్థం జలే తస్మిన్నమజ్జయత్.
దృష్ట్వా తథావిధాం నావం కన్యాం చ బహుదుఃఖితామ్.
భీతేన మనసా దుఃఖమాపురాశ్చర్యమంతికాః,

తా: అందువలన సత్యనారాయణ స్వామి ధనముతోడ అల్లుని పడవను ముంచివేసెను. తీరనుందున్నవారందరు నది చూచి దుఃఖమును ఆశ్చర్యమును గూడ పొందిరి.

శ్లో॥ చింతయానాశ్చ తే సర్వే బభూవుస్తీరవాసకాః.
తతో లీలావతీ కన్యాం దృష్ట్వా సా విహ్వలాభవత్,
విలలాపాతిదుఃఖేన భర్తారం చేదమబ్రవీత్.
ఇదానీం నౌకయా సార్థం కథం సోఽభూదలక్షితః,
న జానే కస్య దేవస్య హేలయా నౌశ్చ సా హృతా.
సత్యదేవస్య మాహాత్మ్యం జ్ఞాతుం కర్తుం న శక్యతే,
ఇత్యుక్త్వా విలలాపైవ తతశ్చ స్వజనై స్సహ.
తతో లీలావతీకన్యాం క్రోడే కృత్వా రురోద హి,

తా: వారందరు నట్లు దుఃఖించుచుండ లీలావతి కొమార్తెను చూచి విహ్వలయగుచు "అల్లుడా! చూచుచుండగనే నౌకతో మునిగిపోతివి గదా! ఇదంతయు సత్యనారాయణుని మాహాత్మ్యము" అని తలంచుకొనుచు కొమార్తెను కౌఁగిలించుకొని దుఃఖింపసాగెను.

శ్లో॥ తతః కలావతీ కన్యా నష్టే స్వామిని దుఃఖితా.
గృహీత్వా పాదుకే తస్య హ్యనుగంతుం మనో దధౌ,

కన్యాయాశ్చరితం దృష్ట్వా సభార్యస్స్వజనో వణిక్.
అతిశోకేన సంతప్తశ్చింత యామాస ధర్మవిత్,
హృదా వా సత్యదేవేనభ్రాంతోఽహం సత్యమాయయా
సత్యపూజాం కరిష్యామి యథా విభవవిస్తరం,
ఇతి సర్వాన్సమాహూయ కథయిత్వా మనోగతమ్.
సత్వా చ దండవద్భూమౌ సత్యదేవం పునఃపునః,

తా: అంతట కళావతి భర్త మృతినొందెనని తలఁచి అతని పాదుకలను గైకొని వానితో సమాగమము చేయుటకు సిద్ధపడెను. సాధువు అది చూచి మిగుల విచారించుచు "ఇదియంతయు సత్యనారాయణస్వామి మాయ తప్ప వేరుకాదు. కావున నా వైభవము ననుసరించి ఇఁక వెంటనే స్వామిని కొలిచెదను" అని నిశ్చయించుకొని అందరను చేరఁబిలిచి తన యుద్దేశము నెరిఁగించి స్వామిని సాష్టాంగపడి వేఁడుకొనెను.

శ్లో॥ తతస్తుష్టస్సత్యదేవో దీనానాం పరిపాలకః.
జగాద వచనం చైవం కృపయా భక్తవత్సలః,
త్యక్త్వా ప్రసాదం తే కన్యా పతిం ద్రష్టుం సమాగతా.
అతోఽదృష్టోఽభవ త్తస్యాః కన్యకాయాః పతిర్ధ్రువం,
గృహం గత్వాతత్ప్రసాదం భుక్త్వా సాయాతి చేత్పునః.
లబ్ధభర్త్రీ సుతా సాధో భవిష్యతి న సంశయః.

తా: స్వామి అంతట సంతుష్టుఁడై "ఓ సాధూ! నీ కూఁతురు నా ప్రసాదమును భుజింపకుండా భర్తను చూచుటకు వచ్చినది. ఆ కారణము వలన నీ అల్లుఁడామెకును మీకును కన్పింపఁడయ్యెను. ఆమె యింటికరిగి ప్రసాదము పుచ్చుకొని మరల వచ్చెనని అంతయు శుభమగును. ఆమె భర్తను పొంది సుఖించును. మీరందరు నానందింతురు" అని చెప్పెను.

శ్లో॥ కన్యకా తాదృశం వాక్యం శ్రుత్వా గగనమండలాత్.
క్షిప్రం తదా గృహం గత్వా ప్రసాదమనుభుజ్య చ,
తతః కళావతీ కన్యా జగాద పితరం ప్రతి.
ఇదానీం స్వగృహం యాహి విలంబం కురుషే కథం,
తుచ్ఛ్రుత్వా కన్యకావాక్యం సంతుష్టోఽభూద్వణిక్సుతః.
పూజనం సత్యదేవస్య కృత్వా విధివిధానతః,
ధనై ర్బంధుగణైస్సార్ధం జగామ నిజమందిరమ్.

తా: ఆకాశము నుండి వచ్చిన వాక్యము విని కళావతి వెంటనే యింటి కరిగి ప్రసాదము స్వీకరించి వచ్చెను. ఆమె వచ్చునప్పటికి భర్త నావతోఁగూడ తేలియుండెను. ఆ భార్యభర్తలు, బంధువులు అందరు ఆనందించిరి. అప్పుడు కళావతి తండ్రినిఁ జూచి "నాయనా! ఆలస్యమేల చేసెదవు ? ఇంటికి నడువుము" అని చెప్పెను. అది విని



సాధువు బంధువులందరు నానందించు చుండ అక్కడనే వ్రతము చేసి ధనములతోడను, బంధుగణములతోడను నిజమందిరమున కరిగెను.

శ్లో॥ పౌర్ణమాస్యాం చ సంక్రాంతౌ కృతవాన్సత్యపూజనం,
ఇహలోకే సుఖం భుక్త్వా చాంతే సత్యపురం యయౌ.

తా: పిదప సాధువు బ్రతికియున్నంత కాలము పౌర్ణమినాఁడును రవి సంక్రమణమునాఁడును తప్పకుండ శ్రీ సత్యనారాయణ వ్రతము చేయుచు బ్రతికియున్నంత కాలము సకలసుఖములు ననుభవించి అంతమున సత్యపురమున కరిగెను.

# పంచమోఽధ్యాయః

సూత ఉవాచ:

శ్లో॥ అథాన్యత్సంప్రవక్ష్యామి శృణుధ్వం, మునిస త్తమాః,
ఆసీత్తుంగధ్వజో రాజా ప్రజాపాలనతత్పరః.

తా: సూతుఁడు మరల నిట్లు చెప్పెను. మునీంద్రులారా! ఇఁక నొక కథ చెప్పెద నాలకింపుఁడు. తొల్లి తుంగధ్వజుఁడు అను రాజు ప్రజలను కన్నతండ్రి వోలె పరిపాలించు చుండెను.

శ్లో॥ ఏక దా స వనం గత్వా హత్వా బహువిధాన్పశూన్,
ఆగత్య బిల్వమూలం చ దృష్ట్వా సత్యస్యపూజనమ్.
గోపాః, కుర్వంతి సంతుష్టా భక్తియుక్తాస్సబాంధవాః,
రాజా దృష్ట్వాపి దర్పేణ న గత్వా తం ననామ సః.

తా: అతఁ డొకనాఁడు అరణ్యమున కరిగి అనేక జంతువులను సంహరించి వచ్చుచు ఒక మారేడు చెట్టు క్రింద గొల్లలు సబాంధువులై శ్రీ సత్యనారాయణ వ్రతము చేయుచుండుటను చూచియు రాజగర్వము వలన అటు వెళ్ళక చూడక, నమస్కారమైన చేయక వెడలిపోయెను.

శ్లో॥ తతో గోపగణాస్సర్వే ప్రసాదం నృపసన్ని ధౌ,
సంస్థాప్య పునరాగత్య భుక్త్వా సర్వే యథేప్సితమ్.

తా: తరువాత గొల్లలు ప్రసాదము తెచ్చి రాజు ముంగటనుంచి, మరల పూజాస్థలము చేరి అందరును భక్తితో భుజించిరి.

శ్లో॥ తతః ప్రసాదం సంత్యజ్య రాజా దుఃఖమవాప సః,
తస్య పుత్రశతం నష్టం ధనధాన్యాదికం చ యత్.

తా: రాజు ఆ ప్రసాదమును పుచ్చుకొనక నిజనగరమునకు వెడలిపోయెను. గాని స్వామికి ఆగ్రహము పొందుటవలన అతని కొమారులు నూర్గురును నశించిరి. ఉన్న ధనధాన్యాదికమంతయు పోయెను. కేవలము దరిద్రము సంభవించుటయే గాక అనేక కష్టములును వచ్చెను.

శ్లో॥సత్యదేవేన తత్సర్వం నాశితం మమ నిశ్చితం,
అతస్తత్రైవ గచ్ఛామి యత్ర దేవస్య పూజనమ్.
మనసేతి వినిశ్చిత్య యయౌ గోపాలసన్నిధిం,
తతోఽసౌ సత్యదేవస్య పూజాం గోపగణైస్సహ.
భక్తిశ్రద్ధాన్వితో భూత్వా చకార విధినా నృపః,
సత్యదేవప్రసాదేన ధనపుత్రాన్వితోఽభవత్.
ఇహలోకే సుఖం భుక్త్వా చాంతే సత్యపురం యయౌ.

తా: అంతట రాజు "రాజ్యగర్వమున గొల్ల లిచ్చినారని నీచపరచి స్వామి ప్రసాదమును భక్షించనైతిని. స్వామి కోపించి నా సంసారమంతయు నట్టేటఁ గలిపెను. జరిగినదంతయు నిదే. సందేహములేదు." అని నిశ్చయించుకొని మరల ఆ గొల్లల చెంతకే వెళ్లి విధి విధానముగ శ్రీ సత్యనారాయణవ్రతము చేసి వెంటనే ధనవంతుఁ డును, పుత్రవంతుఁడునై బ్రతికియున్నంత కాలము సుఖములు పొంది అంతమున సత్యపురమున కరిగెను.

శ్లో॥య ఇదం కురుతే సత్య వ్రతం పరమదుర్లభమ్.
శృణోతి చ కథాం పుణ్యాం భక్తిముక్తిఫలప్రదాం,
ధనధాన్యాధికం తస్య భవేత్సత్యప్రసాదతః.
దరిద్రో లభతేవిత్తం బద్ధో ముచ్యేత బంధనాత్,
భీతో భయాత్రప్రముచ్యేత సత్యమేవ న సంశయః.

తా: పరమ దుర్లభమగు నీ వ్రత మెవఁడు చేయునో, యెవఁడు కథ వినునో వాఁడు ధనధాన్యాదికమగు సమస్త సంపత్తును పొంది సుఖించును. దరిద్రుడు ధనమునుపొందును. బద్ధుఁడైనవాఁడు ముక్తుఁడగును. భయగ్రస్తుఁడు ధైర్యవంతుఁడగును.

శ్లో॥ఈప్సితం చ ఫలం భుక్త్వా చాంతే సత్యపురం యయౌ,
ఇతి వః కథితం విప్రా స్సత్యనారాయణవ్రతమ్.
యత్కృత్వా సర్వదుఃఖేభ్యో ముక్తో భవతి మానవః,

తా: కోరిన కోరికలన్నియుఁ గూడ పొంది అంతమున సత్యపురమున కరిగి సుఖించును. ఇట్లు మీకు సత్యనారాయణవ్రతము చేయవలసిన యావశక్యమును, విధానమును, మాహాత్మ్యమును, ఫలమును చెప్పితిని.

శ్లో॥విశేషతః కలియుగే సత్యపూజా ఫలప్రదా.
కేచిత్కలౌ వదిష్యంతి సత్యమీశం తమేవ చ.
సత్యనారాయణం కేచిత్సత్యదేవం తథైవ చ.

తా: ఈ కలియుగము ఈ సత్యనారాయణవ్రతమే విశేష ఫలప్రదమైనది. కలియుగమున కొందరు స్వామిని సత్యేశ్వరుఁడని, కొందరు సత్యనారా యణుఁడని, కొందరు సత్యదేవుఁడని పిలిచెదరు.



శ్లో॥నానారూపధరో భూత్వా సర్వేషామీప్సిత ప్రదః,
భవిష్యతి కలౌ సత్యవ్రతరూపే సనాతనః

తా: సనాతనుఁడగు శ్రీమన్నారాయణమూర్తి కలియుగమున అనేక రూపములు పొంది భక్తుల కందరికిని కోరిక లొనగూర్చుచుండును.

శ్లో॥కథాం వా శృణుయాద్యస్తు వ శ్యేద్వా వ్రతముత్తమం,
తస్య నశ్యంతి పాపాని సత్యదేవప్రసాదతః.

తా: వ్రతము చేయకున్నను ఎవరైన వ్రతము చేయుచున్న చూచినను, చివరకు కథను విన్నను స్వామి యనుగ్రహము వలన సకల పాపములను తొలఁగిపోవును.

ఇతి శ్రీస్కాందే రేవాఖండే సత్యనారాయణ వ్రతకథాయాం పంచమోఽధ్యాయ స్సమాప్తః

**పునఃపూజా:** పునః ప్రాణానాయమ్య - శ్రీ సత్యనారాయణముద్దిశ్య శ్రీ సత్యనారాయణస్వామి ప్రీత్యర్థం శ్రీ సత్యనారాయణస్వామినః పునఃపూజాం కరిష్యే. శ్రీ సత్యనారాయణస్వామినే నమః ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి, హస్తయోరర్ఘ్యం సమర్పయామి, స్నపయామి, శుద్ధాచమనీయం సమర్పయామి, వస్త్రయుగ్మం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, దివ్యశ్రీ చందనం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, నానా విధపుష్పాణి పూజయామి. ఓం కేశవాయనమః ... ధూపమాఘ్రాపయామి, దీపం దర్శయామి ధూప దీపానంతర మాచమనీయం సమర్పయామి.

**నైవేద్యం :** ఓం భూర్భువస్సువః ... ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి. శ్రీ సత్యనారాయణస్వామినే అమృతమస్తు అమృతోపస్తరణమసి, ఓం ప్రాణాయస్వాహా ... సమానాయ స్వాహా, మధ్యేమధ్యే పానీయం సమర్పయామి, అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి, తాంబూలం సమర్పయామి, సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి, ప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి. అనయాధ్యానా వాహనాదిషోడశోపచార పూజయా భగవాన్సర్వాత్మకః శ్రీ సత్యనారాయణస్వామీ సుప్రీతస్సుప్రసన్నోవరదో భవతు. శ్రీ సత్యనారాయణప్రసాదం శిరసాగృహ్ణామి.

**ఉద్వాసనం :** యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః, తాని ధర్మాణి ప్రథమాన్యాసన్, తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః

**మంటపదాన :** పునః ప్రాణాయామ్య - పరమేశ్వర ప్రీత్యర్థం స్వర్ణస్వర్చిత ప్రతిమామంటప దానం కరిష్యే. శ్రీ సత్యనారాయణ స్వరూపస్య బ్రాహ్మణస్య ఇదంపాద్యం పాద్యం. నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరు బాహవే, సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే సహస్రకోటీ యుగధారిణే నమః. శ్రీ సత్యనారాయణ స్వరూపస్య బ్రాహ్మణస్య గంధం, అక్షతాన్, పుష్పాణి. అస్మై బ్రాహ్మణాయ యజుశ్శాఖాధ్యాయినే ... గోత్రాయ ... శర్మణే ప్రతిగ్రహీత్రే శ్రీమాన్

గోత్రః ... నామధేయః ధర్మపత్నీసమేతోఽహం గోత్రస్య నామధ్యేయస్య ధర్మపత్నీ సమేతస్య మమోపాత్తదురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సత్యనారాయణ స్వర్ణ స్వర్చిత ప్రతిమామంటపం తుభ్యమహం సంప్రదదేనమమ. దేవశ్య త్వాసవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణోహస్తాభ్యాం ప్రతిగృహ్ణామి. వస్త్రేయసీ ప్రతిగృహ్ణామి. ఏతద్దాన సాద్గుణ్యార్థం యథాశక్తి దక్షిణాం తుభ్యమహం సంప్రదదే నమమ.

శ్రీ సత్యనారాయణ వ్రతకల్పము సమాప్తము.

# శ్రీవిష్ణుసహస్ర నామావళిః

(ప్రతి నామమునకు ముందు "ఓం" అనియు, చివర "నమః" అని పఠించవలెను)

విశ్వస్మై (విశ్వాయ)
విష్ణవే
వషట్కారాయ
భూతభవ్యభవత్ప్రభవే
భూతకృతే
భూతభృతే
భావాయ
భూతాత్మనే
భూతభావనాయ
పూతాత్మనే 10
పరమాత్మనే
ముక్తానాం పరమాగతయే
అవ్యయాయ
పురుషాయ
సాక్షిణే
క్షేత్రజ్ఞాయ
అక్షరాయ
యోగాయ
యోగవిదాంనేత్రే
ప్రధానపురుశ్వరాయ
నారసింహవపుషే
శ్రీమతే
కేశవాయ
పురుషోత్తమాయ
సర్వస్మై (సర్వాయ)
శర్వాయ
శివాయ
స్థాణవే
భూతాదయే
నిధయే
అవ్యయాయ
సంభవాయ
భావనాయ
భర్త్రే
ప్రభవాయ
ప్రభవే
ఈశ్వరాయ
స్వయమ్భువే
శమ్భవే
ఆదిత్యాయ
పుష్కరాక్షాయ
మహాస్వనాయ
అనాదినిధనాయ
ధాత్రే
విధాత్రే
ధాతురుత్తమాయ
అప్రమేమాయ
హృషీకేశాయ
పద్మనాభాయ
అమరప్రభవే
విశ్వకర్మణే 50
మనవే
త్వష్ట్రే
స్థవిష్ఠాయ
స్థవిరాయధ్రువాయ
అగ్రాహ్యాయ
శాశ్వతాయ
కృష్ణాయ
రోహితాక్షాయ
ప్రతర్దనాయ
ప్రభూతాయ 60
త్రికకుద్ధా(బ్ధా)మ్నే
పవిత్రాయ
పరస్మైమంగళాయ
ఈశానాయ
ప్రాణదాయ
ప్రాణాయ
జ్యేష్ఠాయ
శ్రేష్ఠాయ
ప్రజాపతయే
హిరణ్యగర్భాయ
భూగర్భాయ
మాధవాయ
మధుసూదనాయ
ఈశ్వరాయ
విక్రమిణే
ధన్వినే
మేధావినే
విక్రమాయ
క్రమాయ
అనుత్తమాయ 70
దురాధర్షాయ
కృతజ్ఞాయ
కృతయే
ఆత్మవతే
సురేశాయ
శరణాయ
శర్మణే
విశ్వరేతసే
ప్రజాభవాయ
అహ్నే 90
సంవత్సరాయ
వ్యాళాయ
ప్రత్యయాయ
శర్వదర్శనాయ



అజాయ
సర్వేశ్వరాయ
సిద్ధాయ
సిద్ధయే
సర్వాదయే
అచ్యుతాయ 100
వృషాకపయే
అమేయాత్మనే
సర్వయోగవినిస్సృతాయ
వసవే
వసుమనసే
సత్యాయ
సమాత్మనే
అసమ్మితాయ
సమాయ
అమోఘాయ 110
పుండరీకాక్షాయ
వృషకర్మణే
వృషాకృతయే
రుద్రాయ
బహుశిరసే
బభ్రవే
విశ్వయోనయే
శుచిశ్రవసే
అమృతాయ
శాశ్వతస్థాణవే
వరారోహాయ
మహాతపసే
సర్వగాయ
సర్వవిద్భానవే
విష్వక్సేనాయ
జనార్దనాయ
వేదాయ
వేదావిదే
అవజ్ఞాయ
వేదాజ్ఞాయ 130
వేదవిదే
కవయే
లోకాధ్యక్షాయ
సురాధ్యక్షాయ
ధర్మాధ్యక్షాయ
కృతకృత్యాయ
చతురాత్మనే
చతుర్వ్యూహాయ
చతుర్దంష్ట్రాయ
చతుర్భుజాయ
భ్రాజిష్ణవే
భోజనాయ
భోక్త్రే
సహిష్ణవే
జగదాదిజాయ
అనఘాయ
విజయాయ
జైత్రే
విశ్వయోనయే
పునర్వసవే 150
ఉపేన్ద్రాయ
వామనాయ
ప్రాంశవే
అమోఘాయ
శుచయే
ఊర్జితాయ
అతీన్ద్రాయ
సంగ్రహాయ
సర్గాయ
ధృతాత్మనే 160
నియమాయ
యమాయ
వేద్యాయ
వైద్యాయ
సదాయోగినే
వీరఘ్నే
మాధవాయ
మాధవే
అతీన్ద్రియాయ
మహామాయాయ
మహోత్సాహాయ
మహాబలాయ
మహాబుద్ధయే
మహావీర్యాయ
మహాశక్తయే
మహాద్యుతయే
అనిర్దేశ్యవపుషే
శ్రీమతే
అమేయాత్మనే
మహాద్రిధృతే
మహేష్వాసాయ
మహీభర్త్రే
శ్రీనివాసాయ
సతాంగతయే
అనిరుద్ధాయ
సురానన్దాయ
గోవిన్దాయ
గోవిదాంపతయే
మరీచయే
దమనాయ 190
హంసాయ
సువర్ణాయ
భుజగోత్తమాయ
హిరణ్యనాభాయ
సుతపసే
పద్మనాభాయ
ప్రజాపతయే
అమృత్యవే
సర్వదృశే
సింహాయ 200
సన్ధాత్రే
సన్ధిమతే
స్థిరాయ
అజాయ
దుర్మర్షణాయ
శాస్త్రే
విశ్రుతాత్మనే
సురారిఘ్నే
గురవే
గురుతమాయ 210
ధామ్నే
సత్యాయ
సత్యపరాక్రమాయ
నిమిషాయ
అనిమిషాయ
స్రగ్విణే
వాచస్పతయే ఉదారధియే
అగ్రణ్యే
గ్రామణ్యే
శ్రీమతే 220
న్యాయాయ
నేత్రే
సమీరణాయ
సహస్రమూర్ధ్నే
విశ్వాత్మనే
సహస్రాక్షాయ
సహస్రపదే
ఆవర్తనాయ
నివృత్తాత్మనే
సంవృతాయ 230
సంప్రమర్దనాయ
అహస్సంవర్తకాయ
వహ్నయే
అనిలాయ
ధరణీధరాయ
సుప్రసాదాయ
ప్రసన్నాత్మనే
విశ్వసృజే
విశ్వభుజే
విభవే 240
సత్కర్త్రే
సత్కృతాయ
సాధవే
జహ్నవే
నారాయణాయ
నరాయ
అసంఖ్యేయాయ
అప్రమేయాత్మనే
విశిష్టాయ
శిష్టకృతే 250

శుచయే
సిద్ధార్థాయ
సిద్ధసఙ్కల్పాయ
సిద్ధిదాయ
సిద్ధిసాధనాయ
వృషాహిణే
వృషభాయ
విష్ణవే
వృషపర్వణే
వృషోదరాయ 260
వర్ధనాయ
వర్ధమానాయ
వివిక్తాయ
శ్రుతిసాగరాయ
సుభుజాయ
దుర్ధరాయ
వాగ్మినే
మహేన్ద్రాయ
వసుదాయ
వసవే 270
నైకరూపాయ
బృహద్రూపాయ
శిపివిష్టాయ
ప్రకాశనాయ
ఓజస్తేజోద్యుతిధరాయ
ప్రకాశాత్మనే
ప్రతాపనాయ
బుద్ధాయ
స్పష్టాక్షరాయ
మన్త్రాయ 280
చన్ద్రాంశవే
భాస్కరద్యుతయే
అమృతాంశూద్భవాయ
భానవే
శశిబిన్దవే
సురేశ్వరాయ
ఔషధాయ
జగతస్సేతవే
సత్యధర్మపరాక్రమాయ
భూతభవ్యభవన్నాథాయ
పవనాయ
పావనాయ
అనలాయ
కామఘ్నే
కామకృతే
కాన్తాయ
కామాయ
కామప్రదాయ
ప్రభవే
యుగాదికృతే 300
యుగావర్తాయ
నైకమాయాయ
మహాశనాయ
అదృశ్యాయ
వ్యక్తరూపాయ
సహస్రజితే
అనన్తజితే
ఇష్టాయ
విశిష్టాయ
శిష్టేష్టాయ 310
శిఖణ్డినే
నహుషాయ
వృషాయ
క్రోధఘ్నే
క్రోధకృతే కర్త్రే
విశ్వబాహవే
మహీధరాయ
అచ్యుతాయ
ప్రథితాయ
ప్రాణాయ 320
ప్రాణదాయ
వాసవానుజాయ
అపాంనిధయే
అధిష్ఠానాయ
అప్రమత్తాయ
ప్రతిష్ఠితాయ
స్కన్దాయ
స్కన్దధరాయ
ధుర్యాయ
వరదాయ 330
వాయువాహనాయ
వాసుదేవాయ
బృహద్భానవే
ఆదిదేవాయ
పురన్దరాయ
అశోకాయ
తారణాయ
తారాయ
శూరాయ
శౌరయే
జనేశ్వరాయ
అనుకూలాయ
శతావర్తాయ
పద్మినే
పద్మనిభేక్షణాయ
పద్మనాభాయ
అరవిన్దాక్షాయ
పద్మగర్భాయ
శరీరభృతే
మహర్ధయే 350
ఋద్ధాయ
వృద్ధాత్మనే
మహాక్షాయ
గరుడధ్వజాయ
అతులాయ
శరభాయ
భీమాయ
సమయజ్ఞాయ
హవిర్హరయే
సర్వలక్షణలక్షణ్యాయ
లక్ష్మీవతే
సమితింజయాయ
విక్షరాయ
లోహితాయ
మార్గాయ
హేతవే
దామోదరాయ
సహాయ
మహీధరాయ
మహాభాగాయ
వేగవతే
అమితాశనాయ
ఉద్భవాయ
క్షోభణాయ
దేవాయ
శ్రీగర్భాయ
పరమేశ్వరాయ
కరణాయ
కారణాయ
కర్త్రే 380
వికర్త్రే
గహనాయ
గుహాయ
వ్యవసాయాయ
వ్యవస్థానాయ
సంస్థానాయ
స్థానదాయ
ధ్రువాయ
పరర్ధయే
పరమస్పష్టాయ
తుష్టాయ
పుష్టాయ
శుభేక్షణాయ
రామాయ
విరామాయ
విరజాయ
మార్గాయ
నేయాయ
నయాయ
అనయాయ 400
వీరాయ
శక్తిమతాంశ్రేష్ఠాయ
ధర్మాయ
ధర్మవిదుత్తమాయ
వైకుణ్ఠాయ



పురుషాయ
ప్రాణాయ
ప్రాణదాయ
ప్రణ(వా)మాయ
పృథవే 410
హిరణ్యగర్భాయ
శత్రుఘ్నాయ
వ్యాప్తాయ
వాయవే
అధోక్షజాయ
ఋతవే
సుదర్శనాయ
కాలాయ
పరమేష్ఠినే
పరిగ్రహాయ 420
ఉగ్రాయ
సంవత్సరాయ
దక్షాయ
విశ్రామాయ
విశ్వదక్షిణాయ
విస్తారాయ
స్థావరాయస్థాణవే
ప్రమాణాయ
బీజాయ అవ్యయాయ
అర్థాయ 430
అనర్థాయ
మహాకోశాయ
మహాభోగాయ
మహాధనాయ
అనిర్విణ్ణాయ
స్థవిష్ఠాయ
అభువే
ధర్మయూపాయ
మహామఖాయ
నక్షత్రనేమయే
నక్షత్రిణే
క్షమాయ
క్షామాయ
సమీహనాయ
యజ్ఞాయ
ఇజ్యాయ
మహేజ్యాయ
క్రతవే
సత్రాయ
సతాంగతయే 450
సర్వదర్శినే
విముక్తాత్మనే
సర్వజ్ఞాయ
జ్ఞానయోత్తమాయ
సువ్రతాయ
సుముఖాయ
సూక్ష్మాయ
సుఘోషాయ
సుఖదాయ
సుహృదే 460
మనోహరాయ
జితక్రోధాయ
వీరబాహవే
విదారణాయ
స్వాపనాయ
స్వవశాయ
వ్యాపినే
నైకాత్మనే
నైకకర్మకృతే
వత్సరాయ 470
వత్సలాయ
వత్సినే
రత్నగర్భాయ
ధనేశ్వరాయ
ధర్మకృతే
ధర్మగుణే
ధర్మిణే
సతే
అసతే
క్షరాయ 480
అక్షరాయ
అవిజ్ఞాత్రే
సహస్రాంశవే
విధాత్రే
కృతలక్షణాయ
గభస్తినేమయే
సత్త్వస్థాయ
సింహాయ
భూతమహేశ్వరాయ
ఆదిదేవాయ 490
మహాదేవాయ
దేవేశాయ
దేవభృద్గురవే
ఉత్తరాయ
గోపతయే
గోప్త్రే
జ్ఞానగమ్యాయ
పురాతనాయ
శరీరభూతభృతే
భోక్త్రే 500
కపీన్ద్రాయ
భూరిదక్షిణాయ
సోమపాయ
అమృతపాయ
సోమాయ
పురుజితే
పురుసత్తమాయ
వినయాయ
జయాయ
సత్యసన్ధాయ 510
దాశార్హాయ
సాత్వతాంపతయే
జీవాయ
వినయిత్రేసాక్షిణే
ముకున్దాయ
అమితవిక్రమాయ
అమ్భోనిధయే
అనన్తాత్మనే
మహోదధిశయాయ
అన్తకాయ 520
అజాయ
మహార్హాయ
స్వాభావ్యాయ
జితామిత్రాయ
ప్రమోదనాయ
ఆనన్దాయ
నన్దనాయ
నన్దాయ
సత్యధర్మిణే
త్రివిక్రమాయ
మహర్షయేకపిలాచార్యాయ
కృతజ్ఞాయ
మేదినీపతయే
త్రిపదాయ
త్రిదశాధ్యక్షాయ
మహాశృంగాయ
కృతాన్తకృతే
మహావరాహాయ
గోవిన్దాయ
సుషేణాయ 540
కనకాఙ్గదినే
గుహ్యాయ
గభీరాయ
గహనాయ
గుప్తాయ
చక్రగదాధరాయ
వేధసే
స్వాంగాయ
అజితాయ
కృష్ణాయ 550
దృఢాయ
సఙ్కర్షణాయ
అచ్యుతాయ
వరుణాయ
వారుణాయ
వృక్షాయ
పుష్కరాక్షాయ
మహామనసే
భగవతే
భగఘ్నే 560

ఆనన్దినే
వనమాలినే
హలాయుధాయ
ఆదిత్యాయ
జ్యోతిరాదిత్యాయ
సహిష్ణవే
గతిసత్తమాయ
సుధన్వనే
ఖణ్డపరశవే
దారుణాయ 570
ద్రవిణప్రదాయ
దివిస్పృశే
సర్వదృగ్వ్యాసాయ
వాచస్పతయే అయోనిజాయ
త్రిసామ్నే
సామగాయ
సామ్నే
నిర్వాణాయ
భేషజాయ
భిషజే 580
సన్న్యాసకృతే
శమాయ
శాన్తాయ
నిష్ఠాయ
శాన్త్యై
పరాయణాయ
శుభాంగాయ
శాన్తిదాయ
స్రష్టే
కుముదాయ 590
కువలేశయాయ

గోహితాయ
గోపతయే
గోప్త్రే
వృషభాక్షాయ
వృషప్రియాయ
అనివర్తినే
నివృత్తాత్మనే
సంక్షేప్త్రే
క్షేమకృతే 600
శివాయ
శ్రీ వత్సవక్షసే
శ్రీవాసాయ
శ్రీపతయే
శ్రీమతాం వరాయ
శ్రీదాయ
శ్రీశాయ
శ్రీనివాసాయ
శ్రీనిధయే
శ్రీవిభావనాయ
శ్రీధరాయ
శ్రీకరాయ
శ్రేయసే
శ్రీమతే
లోకత్రయాశ్రయాయ
స్వక్షాయ
స్వంగాయ
శతానన్దాయ
నన్దయే
జ్యోతిర్గణేశ్వరాయ
విధేయాత్మనే
సత్కీర్తయే

ఛిన్నసంశయాయ
ఉదీర్ణాయ
సర్వతశ్చక్షుషే
అనీశాయ
శాశ్వతాయ, స్థిరాయ
భూశయాయ
భూషణాయ 630
భూతయే
విశోకాయ
శోకనాశనాయ
అర్చిష్మతే
అర్చితాయ
కుమ్భాయ
విశుద్ధాత్మనే
విశోధనాయ
అనిరుద్ధాయ
అప్రతిరథాయ
ప్రద్యుమ్నాయ
అమితవిక్రమాయ
కాలనేమిఘ్నే
వీరాయ
శౌరయే
శూరజనేశ్వరాయ
త్రిలోకాత్మనే
త్రిలోకేశాయ
కేశవాయ
కేశిఘ్నే 650
హరయే
కామదేవాయ
కామపాలాయ
కామినే

కాన్తాయ
కృతాగమాయ
అనిర్దేశ్యవపుషే
విష్ణవే
వీరాయ
అనన్తాయ 660
ధనంజయాయ
బ్రహ్మణ్యాయ
బ్రహ్మకృతే
బ్రహ్మణే
బ్రహ్మవివర్ధనాయ
బ్రహ్మవిదే
బ్రాహ్మణాయ
బ్రహ్మిణే
బ్రహ్మజ్ఞాయ 670
బ్రాహ్మణప్రియాయ
మహాక్రమాయ
మహాకర్మణే
మహాతేజసే
మహోరగాయ
మహాక్రతవే
మహాయజ్వనే
మహాయజ్ఞాయ
మహాహవిషే
స్తవ్యాయ 680
స్తవప్రియాయ
స్తోత్రాయ
స్తుతయే
స్తోత్రే
రణప్రియాయ
పూర్ణాయ

పూరయిత్రే
పుణ్యాయ
పుణ్యకీర్తయే
అనామయాయ
మనోజవాయ
తీర్థకరాయ
వసురేతసే
వసుప్రియాయ
వసుప్రదాయ
వసవే
వసుమనసే
హవిషే
సద్గతయే
సంస్కృతయే
సత్తాయై
సద్భూతయే
సత్పరాయణాయ
శూరసేనాయ
యదుశ్రేష్ఠాయ
సన్నివాసాయ
సుయామునాయ
భూతావాసాయ
వాసుదేవాయ 710
సర్వాసునిలయాయ
అనలాయ
దర్పఘ్నే
దర్పదాయ
దృప్తాయ
దుర్ధరాయ
అపరాజితాయ
విశ్వమూర్తయే



మహామూర్తయే
దీప్తమూర్తయే
అమూర్తిమతే
అనేకమూర్తయే
అవ్యక్తాయ
శతమూర్తయే
శతాననాయ
ఏకస్మై (ఏకాయ)
నైకస్మై (నైకాయ)
సవాయ
కాయ
కస్మై (కిమే) 730
యస్మై (యతే)
తస్మై (తతే)
పదమనుత్తమాయ
లోకబన్ధవే
లోకనాథాయ
మాధవాయ
భక్తవత్సలాయ
సువర్ణవర్ణాయ
హేమాంగాయ
వరాంగాయ 740
చన్దనాఙ్గదినే
వీరఘ్నే
విషమాయ
శూన్యాయ
ఘృతాశిషే
అచలాయ
చలాయ
అమానినే

మానదాయ
మాన్యాయ 750
లోకస్వామినే
త్రిలోకధృతే
సుమేధసే
మేధజాయ
ధన్యాయ
సత్యమేధసే
ధరాధరాయ
తేజోవృషాయ
ద్యుతిధరాయ
సర్వశస్త్రభృతాం వరాయ
ప్రగ్రహాయ
నిగ్రహాయ
వ్యగ్రాయ
నైకశృంగాయ
గదాగ్రజాయ
చతుర్మూర్తయే
చతుర్బాహవే
చతుర్వ్యూహాయ
చతుర్గతయే
చతురాత్మనే 770
చతుర్భావాయ
చతుర్వేదవిదే
ఏకపాదే
సమావర్తాయ
అనివృత్తాత్మనే
దుర్జయాయ
దురతిక్రమాయ
దుర్జయాయ

దుర్గమాయ
దుర్గాయ 780
దురావాసాయ
దురారిఘ్నే
శుభాంగాయ
లోకసారంగాయ
సుతన్తవే
తన్తువర్ధనాయ
ఇన్ద్రకర్మణే
మహాకర్మణే
కృతకర్మణే
కృతాగమాయ
ఉద్భవాయ
సున్దరాయ
సున్దాయ
రత్ననాభాయ
సులోచనాయ
అర్కాయ
వాజసనాయ
శృఙ్గిణే
జయన్తాయ
సర్వవిజ్జయినే 800
సువర్ణబిన్దవే
అక్షోభ్యాయ
సర్వవాగీశ్వరేశ్వరాయ
మహాహ్రదాయ
మహాగర్తాయ
మహాభూతాయ
మహానిధయే
కుముదాయ

కున్దరాయ
కున్దాయ
పర్జన్యాయ
పావనాయ
అనిలాయ
అమృతాంశాయ
అమృతవపుషే
సర్వజ్ఞాయ
సర్వతోముఖాయ
సులభాయ
సువ్రతాయ
సిద్ధాయ 820
శత్రుజితే
శత్రుతాపనాయ
న్యగ్రోధాయ
ఉదుంబరాయ
అశ్వత్థామ
చాణూరాంధ్రనిషూదనాయ
సహస్రార్చిషే
సప్తజిహ్వాయ
సప్తైధసే
సప్తవాహనాయ
అమూర్తయే
అనఘాయ
అచిన్త్యాయ
భయకృతే
భయనాశనాయ
అణవే
బృహతే
కృశాయ

స్థూలాయ
గుణభృతే 840
నిర్గుణాయ
మహతే
అధృతాయ
స్వధృతాయ
స్వాస్థ్యాయ
ప్రాగ్వంశాయ
వంశవర్ధనాయ
భారభృతే
కథితాయ
యోగినే 850
యోగీశాయ
సర్వకామదాయ
ఆశ్రమాయ
శ్రమణాయ
క్షామాయ
సువర్ణాయ
వాయువాహనాయ
వసుంధరాయ
ధనుర్వేదాయ
దణ్డాయ 860
దమయిత్రే
దమాయ
అపరాజితాయ
సర్వసహాయ
నియన్త్రే
అనియమాయ
అయమాయ
సత్త్వవతే

సాత్త్వికాయ
సత్యాయ
సత్యధర్మపరాయణాయ
అభిప్రాయాయ
ప్రియార్హాయ
అర్హాయ
ప్రియకృతే
ప్రీతివర్ధనాయ
విహాయసగతయే
జ్యోతిషే
సురుచయే
హుతభుజే 880
విభవే
రవయే
విరోచనాయ
సూర్యాయ
సవిత్రే
రవిలోచనాయ
అనన్తాయ
హుతభుజే
భోక్త్రే
సుఖదాయ 890
నైకజాయ
అగ్రజాయ
అనిర్విణ్ణాయ
సదామర్షిణే
లోకాధిష్ఠానాయ

అద్భుతాయ
సనాతనాయ
సనాతనతమాయ
కపిలాయ
కపయే
అవ్యయాయ
స్వస్తిదాయ
స్వస్తికృతే
స్వస్తినే
స్వస్తిభుజే
స్వస్తిదక్షిణాయ
అరౌద్రాయ
కుండలినే
చక్రిణే
విక్రమిణే
ఊర్జితశాసనాయ
శబ్దాతిగాయ
శబ్దసహాయ
శిశిరాయ
శర్వరీకరాయ
అక్రూరాయ
పేశలాయ
దక్షాయ
దక్షిణాయ
క్షమిణాయ
క్షమిణాంవరాయ
విద్వత్తమాయ

వీతభయాయ
పుణ్యశ్రవణకీర్తనాయ
ఉత్తారణాయ
దుష్కృతిఘ్నే
పుణ్యాయ
దుస్స్వప్ననాశనాయ
వీరఘ్నే
రక్షణాయ
సంతాయ
జీవనాయ
పర్యవస్థితాయ
అనంతరూపాయ
అనంతశ్రియే
జితమన్యవే
భయావహాయ
చతురస్రాయ
గంభీరాత్మనే
విదిశాయ
వ్యాదిశాయ
దిశాయ
అనాదయే
భువోభువే
లక్ష్మ్యై
సువీరాయ
రుచిరాంగదాయ
జననాయ
జనజన్మాదయే

భీమాయ
భీమపరాక్రమాయ
ఆధారనిలయాయ
ధాత్రే
పుష్పాహాసాయ
ప్రజాగరాయ
ఊర్ధ్వగాయ
సత్పథాచారాయ
ప్రాణదాయ
ఓం ప్రణవాయ
ప్రాణాయ
ప్రమాణాయ
ప్రాణనిలయాయ
ప్రాణభృతే
ప్రాణజీవనాయ
తత్త్వాయ
తత్త్వవిదే
ఏకాత్మనే
జన్మమృత్యు
జరాతిగాయ
భూర్భువ
స్స్వస్తరుస్తారాయ
తారాయ
సవిత్రే
ప్రపితామహాయ
యజ్ఞాయ
యజ్ఞపతయే

యజ్వనే
యజ్ఞాంగాయ
యజ్ఞవాహనాయ
యజ్ఞభృతే
యజ్ఞకృతే
యజ్ఞినే
యజ్ఞభుజే
యజ్ఞభుజే
యజ్ఞసాధనాయ
యజ్ఞాంతకృతే
యజ్ఞగుహ్యాయ
అన్నాయ
అన్నదాయ
ఆత్మయోనయే
స్వయంజాతాయ
వైఖానసాయ
సామగాయనాయ
దేవకీనందనాయ
స్రష్ట్రే
శంఖభృతే
మాదా
చక్రిణే
గదాధరాయ
రథాంగపాణయే
అక్షోభ్యాయ
ఓం సర్వప్రహరణా
యుధాయ నమః